ప్రజాశక్తి
గురువారం 11 ఏప్రిల్ 2024 8 పేజీలు




శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

జనం కోసం సిపిఎం పోరాటాలు..!

➤ హక్కులు సాధించుకున్నారు.. ➤ బడా వ్యక్తుల మధ్య ఉద్యమ నేత

(సిపిఎం ఉద్యమ చరిత్ర-1)



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు (పాత చిత్రం)

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎంకు సింహపురిలో ఎంతో గుర్తింపు ఉంది. పదవులు, ఓట్లు కోసం కాకుండా నిరంతరం ప్రజా సేవతోనే ముందుకు పోతుంది. ప్రజలు, కార్మికులు, కర్షకులు, ఉపాధ్యాయులు, యువకులు, మహిళలు ఒక్కరేమిటి ఎవరికి ఏ కష్టమొచ్చినా ఎర్రజెండా నిలిచిన చరిత్ర ఇక్కడుంది. పుచ్చపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య వారసులుగా పోరాటాలు నిర్వహిస్తూ, లాఠీఛార్జీలు, కేసులను లెక్కచేయకుండా ఎందరో నేతలు జీవితాలు త్యాగం చేశారు. అనేక సార్లు ఎంఎంఎల్‌గా, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకున్న చరిత్ర నెల్లూరుకు ఉంది. ఇండియా ఫోరమ్ అభ్యర్థిగా మూలం రమేష్ రంగంలో దిగారు. టిడిపి అభ్యర్థి బడా విద్యావేత్తకాగ, వైసిపి అభ్యర్థి అధికారపార్టీ సపోర్టుతో ముందుకు వస్తున్నారు. ప్రజలను నమ్ముకొని అతి సాధారణ వ్యక్తిగా సిపిఎం అభ్యర్థిగా మూలం రమేష్‌ను ప్రజలు చూస్తున్నారు..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

సింహపురి చరిత్రలో సిపిఎంకు ఒక పేజీ ఉంది. ఇక్కడ జరిగే అనేక ఉద్యమాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో సిపిఎం పోరాట కృషి ఎంతో గొప్పగా చెప్పొచ్చు. 1955 నుంచి ఇక్కడ నుండి సిపిఎం తరపున పోటీచేసిన అనేక మంది అభ్యర్థులు విజయం సాధించారు. అటు తర్వాత రాజకీయ మార్పుల్లో ప్రజా ప్రతి నిధుల ఎంపిక జరగక పోయినా ఏనాడు ప్రజ లను వీడలేదు.. మరువలేదు. సీనియర్ నేత జక్కా వెంకయ్య నేతృత్వంలో భూ పోరాటాలు సాగాయి. పేదలకు భూములు పంపిణీ చేశారు. అక్షరాస్యత, పొదుపు ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమం, కృష్ణపట్నం పోర్టు సాధించుకోడానికి జరిగిన ఉద్యమాల్లో సిపిఎం, ప్రజా సంఘాలు నిర్వహించిన దశలవారీ పోరాటాలు ఇప్పటికీ నెల్లూరు ప్రజలకు గుర్తున్నాయి. ఓట్లు, సీట్లతోనే ప్రజలను చూసే రాజకీయపార్టీలు, నేతలున్న ఈ రోజుల్లో వీటితో ఏ మాత్రమూ సంబంధం లేకుండా ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరా టం చేస్తుంది సిపిఎం. ఈ పోరాట చరిత్రలు ఒక్కరోజులో చెప్పే పరిస్థితి కాదు. కృష్ణపట్నం పోర్టు వస్తే జిల్లాలోని యువతకు ఉద్యోగ,ఉపాధి లభిస్తుందని జిల్లాలో మానవహారం నిర్వహిం చారు. అనేక సార్లు ఆందోళనలు చేశారు. ఫలితంగా టిడిపి, అటు తరువాత కాంగ్రెస్ ప్రభుత్వాలు పోర్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ పోర్టు కేవలం ప్రభుత్వ విధానం కాదు, ప్రజా పోరాటాల ఫలిత మేనని కొందరికి మాత్రమే తెలుసు. ఆసియాలోనే అతిపెద్ద పోర్టుగా కృష్ణపట్నం పోర్టు అభివృద్ధి చెందింది. ఇప్పుడు జరగు తోన్న పరిణామాలపైనా సిపిఎం, కార్మిక సంఘాలు పోరా టం చేస్తున్నాయి. యల్లాయ పాళెంలో జరిగిన భూ పోరాటం చరిత్రలో నిలిచిపోయింది. పెత్త oదార్లు, భూస్వాములతో ఎదు రొడ్డి పోరాడి సిపిఎం పేదలకు భూమి సాధించింది. ఆ రోజుల్లోనే సుమారు 10 వేల ఎకరాలు భూమిని పేదలకు పంపిణీ చేశారంటే సిపిఎం పోరాట ఫలితమే. సారా వ్యతిరేక ఉద్యమం ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. చిన్న ఉద్యమంగా ప్రారంభమైన దీనిని ఆరోజుల్లో సిపిఎం, అనుబంధ ప్రజా సం ఘాలు ముందుండి నడిపాయి. సిపిఎం నేత జక్కా వెంకయ్యతో పాటు ఆపార్టీ నేతలంతా జిల్లా వ్యాపితంగా పాదయాత్ర నిర్వహించారు. సారా పాటలను నిలుపుదల చేయడంతో పాటు , సారాను దగ్ధం చేశారు. రోజులు, నెలలు, సంవత్సరాల

▶ 2లో

భద్రతా ఏర్పాట్లు పరిశీలన



ప్రజాశక్తి-నెల్లూరు

కనువర్తిపాడు సమీపంలోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రం భద్రత ఏర్పాట్లను ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులను భద్రపరిచే స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాన్ని ఆయన స్వయంగా సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారికేడ్లు ఏ విధంగా ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర సాయుద దళాలను, జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులను ఏ విధంగా ఉపయోగించాలి, లోకల్ పోలీసులు చేత ఎక్కడ బందోబస్తు ఏర్పాటు చేయాలి, స్ట్రాంగ్ రూమ్ కి ఈవిఎం బాక్సులు వచ్చే బస్సులను ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏ విధంగా చూసుకోవాలి అన్న పలు అంశాలపై

▶ 2లో

ప్రజాసమస్యల పరిష్కారమే సిపిఎం లక్ష్యం


ప్రచారం చేస్తున్న మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు:ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఎం లక్ష్యమని ఇండియా ఫోరమ్ సిపిఎం నెల్లూరు సిటీ అభ్యర్థి మూలం రమేష్,, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నూరు భాస్కరయ్య అన్నారు. . బుధవారం నగర నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ అహ్మద్‌నగర్ తోట, బిసి నాయుడు వీధి, సత్యనా రాయణ పురం, మైపాడు రోడ్డు, తదితం ప్రాంతాల్లో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచార కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం అభ్యర్థిగా ఎన్నికల

▶ 2లో

ఏపి భవిష్యత్తు కోసం

తొత్తు..పొత్తు పార్టీలను ఓడిద్దాం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నెల్లూరు


మాట్లాడతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే మతతత్వ పార్టీకి తొత్తుగా..పొత్తుగా వ్యవహరిస్తున్న పార్టీలను ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. మే 13వ తేదీన జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా బ్లాక్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ పరిచయ సభా కార్యక్రమం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యఅ తిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర నియోజకవర్గానికి సిపిఎం అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిచిన మూలం రమేష్ నిస్వార్థపరుడని, తన జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేసి జైలు జీవితాన్ని గడిపారన్నారు. అనేక నిర్బంధాలను సైతం అధిగమించారన్నారు. నగరంలో కార్పొరేటర్‌గా గతంలో పనిచేసిన అనుభవం ఉందన్నారు.ఆ సమయంలో వెంకటేశ్వరపురం, జనార్ధన్‌రెడ్డి కాలనీ, భగత్‌సింగ్ కాలనీ, ఆయా పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారన్నారు. అటువంటి వ్యక్తి ఇండియా కూటమి, వామపక్షపార్టీల మద్దతుతో ఎన్నికల బరిలో నిలిచారన్నారు. నగర నియోజక వర్గానికి పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థి భారీగా నగదు ఖర్చు చేసి ఓటర్లను ప్రలోభాలకు గురి చేసి గెలవాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇక వైసిపి అభ్యర్థి గారడీతోటి వలంటీర్లను, అధికార వ్యవస్థను వినియోగించుకోని ఏదొక రకంగా అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఇరు పార్టీలకు చెందిన అభ్యర్థులు కేంద్రంలో అధికారంలోని బిజెపికి తందానా పాడుతూ రాష్ట్రానికి ద్రోహం

▶ 2లో

సెక్టోరల్ ఆఫీసర్ల పాత్ర కీలకం:కలెక్టర్

5లో

విశ్రాంత కలెక్టర్ రాజుకు మద్దతు ఇవ్వాలి

4లో

దుమ్ముమయంగా ఇస్కపాలెం

8లో

జనసేనకు మనుక్రాంత్‌రెడ్డి గుడ్‌బై

వైసిపిలో చేరుతానని ప్రకటన


మాట్లాడుతున్న మనుక్రాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌రెడ్డి ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. త్వరలో వైసిపిలో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు. బుధవారం రాత్రి మాగుంట లేఅవుట్‌లోని మనుక్రాంత్ నివాసానికి ఎంపిలు, విజయసాయిరెడ్డి, బీద మస్తాన్‌రావు, ఆదాల

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం


ప్రచారం చేస్తున్న నారాయణ సతీమణి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ఏ ఇంటికి వెళ్లినా, ఏ డివిజన్ కు వెళ్లినా నారాయణ చేసిన అభివృద్ధి పనులే తెలుపుతున్నారని, మాజీ మంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు.నెల్లూరు నగరం 5 డివిజన్ జాకీర్ హుస్సేన్ నగర్, 49వ డివిజన్ ఈద్గామిట్ట, 16వ డివిజన్ జగదీష్ నగర్ లలోని తదితర ప్రాంతాల్లో ఆమె బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి డివిజన్లలోని ప్రతీ ఇంటింటికెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ కరపత్రాలు అందచేస్తూ... 2014 నుంచి 2019 వరకు నారాయణ చేసిన అభివృద్ధిని ప్రజలకి వివరించారు. ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా నారాయణను అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

భద్రతా ఏర్పాట్లు పరిశీలన

మొదటిపేజీ తరువాయి

సూచనలు, సలహాలు చేశారు . అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లో చుట్టుపక్కల ప్రాంతాలను ప్రధాన మార్గాలను పరిశీలించి, రక్షణ పరంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. కళాశాల చుట్టుపక్కల ఏర్పాటు చేయనున్న మూడంచెల భద్రతను, సిసి కెమెరాల ఏర్పాటు, ఇతర ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇతర శాఖల సమన్వయంతో కౌంటింగ్ కేంద్రాలను త్వరితగతిన సిద్ధం చేయాలని ఆదేశాలు జారీచేశారు.

జనం కోసం సిపిఎం పోరాటాలు

మొదటిపేజీ తరువాయి

కాలం ఈ ఉద్యమం నడిచింది. మహిళలు, ప్రజలను నడిపించిన దానిలో సిపిఎం నాయకత్వం అగ్రభాగాన నడిచింది. రాత్రి, పగలు ఏసి స్టేడియంలో నేతలు పడుకొని సారా పాటలు సాగకుండా చేశా రు. అటు తరువాత అధికారం లోకి వచ్చిన ఎన్‌టి రామా రావు సంపూర్ణ మద్య పానాన్ని ప్రకటించాల్సి వచ్చింది. ఇంతటి మహత్తర పోరాటం వెనుక కమ్యూనిస్టులు నిలిచి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. ఇతర పార్టీలు ఎన్నికల్లో ఓట్లు, సీట్ల కోసం ఎదురుచూస్తే, సిపిఎం నాయకులు మాత్రమే ప్రజలు, మహిళలు వారి కష్టాలను చూశారని అప్పట్లోనే ప్రశంశలు అందుకున్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన విద్యుత్ పోరాటం చరిత్రలో నిలిచిపోతుంది. ఆరోజు అగ్రభాగాన నిలిచింది సిపిఎం నేతలే. లాఠీఛార్జీలు, కేసులు అనుభవించారు. ఇలా జిల్లా ఉద్యమ చరిత్రలో సిపిఎం పాత్రను ఒక్క రోజులో చెప్పే పరిస్థితి కనిపించడం లేదు. నేడు జరుగుతోన్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో నెల్లూరు నగరం నుంచి సిపిఎం అభ్యర్థిగా మూలం రమేష్ పోటీ చేస్తున్నారు. 40 సంవత్సరాలుగా ఉద్యమ నేత ప్రజల పక్షాన పోరాటం సాగిస్తున్న వక్తిగా ఆయనకు పేరుంది. ఓ వైపు తెలుగుదేశం పార్టీ బడా విద్యావేత్త, కోట్ల రూపాయల అధిపతి పి.నారాయణను రంగంలోకి దింపింది. మరో వైపు అధికార వైసిపి అభ్యర్థిగా ఖలీల్ అహ్మద్‌ను రంగంలో పెట్టి అర్థ, అంగ బలం ప్రదర్శిస్తుంది. సిపిఎం నిర్వహించిన పోరాటాలు, ప్రజలను నమ్మి పోటీలో ఉన్న మూలం రమేష్‌ను ప్రజలు ఆదరిస్తారని ఆపార్టీ నేతలు భావిస్తున్నారు.

జనసేనకు మనుక్రాంత్‌రెడ్డి గుడ్‌బై

మొదటిపేజీ తరువాయి

ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలు కలిశారు. పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. అనంతరం మనుక్రాంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాను ఆరేళ్లు పార్టీ కోసం పనిచేశానన్నారు. టికెట్ ఇవ్వకపోవడంతో మనస్థాపం చెందానని తెలిపారు. జగన్ సమక్షంలో వైసిపిలో చేరుతానని ప్రకటించారు. విజయసాయిరెడ్డి మాట్లాడుతూ వైసిపి ఆయనకు సముచిత స్థానం ఇస్తుందని పార్టీ విజయం సాధించిన వెంటనే తర్వాత జరిగే ఎన్నికల్లో అయినా ఆయనకు గౌరవ ప్రదమైన పోస్టు అప్పగిస్తానని తెలియజేశారు.

సాగు, తాగునీటికి కృషి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

ఎన్నికల ప్రచారంలో భాగంగా వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం, పోలినేనిచెరువు పంచాయతీ పరిధిలోని అంకభూపాలపురం, రామచంద్రాపురం, పోలినేనిచెరువు, అమ్మపాలెం నాగిరెడ్డిపాలెం, వీరన్నపాలెం, గరుకుపాలెం కొండసముద్రం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేస్తూ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ నాగేశ్వరరావుకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ పంచాయతీల్లో తాగు, సాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, రాబోయే మన ప్రభుత్వంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా రాళ్లపాడు ప్రాజెక్టు నుంచి ఈ ప్రాంతానికి నీటిని తీసుకొచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఎం లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

బరిలో నిలిచిన మూలం రమేష్ చాలా కాలం నుంచి ప్రజా సమస్యల పరిష్కారమే తన అజెండాగా పెట్టుకొని పనిచేస్తున్నారన్నారు. కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ, విసికె వంటి అనేక పార్టీలు కలిసిన ఇండియా ఫోరమ్ అభ్యర్థిగా పోటీ చేస్తు న్నారన్నారు. సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ మాట్లాడుతూ నగరంలో కార్మిక, కర్షక ఉద్యమాలకు తమ పార్టీ శ్రీకారంచుట్టి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిందన్నారు. అహ్మద్‌నగర్ ప్రాంతం లోని కాలువ గట్ల మీద ఉన్న నిరుపేదల నివాసాలు తొలగించే క్రమంలో సిపిఎం అడ్డుకొని న్యాయ స్థానాన్ని ఆశ్రయించి ఇళ్ల స్థలాలను నిలిపామన్నారు. అదే విధంగా బర్మాషాల్ గుంట ప్రాంతంలోని రైల్వే స్థలంలో నిరుపేదల నివాసాలను తొలగించే క్రమంలో సిపిఎం పోరాటం చేసింద న్నారు. ఇళ్లను కోల్పో తున్న వారందరికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపిన అనంతరం ప్రభుత్వం ఇళ్లను తొలగించే విధంగా సిపిఎం పోరాటం చేసింద న్నారు. నగరంలోని మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టిడిపి, వైసిపి ప్రభుత్వ పాలనల్లో నిరంతరం పోరాటాలు చేసి కార్మికుల పక్షాన నిలిచింది సిపిఎం అన్నారు. అంగన్‌వాడీ, ఆశా, కార్మికుల, కర్షకుల, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కా రానికి చేసే పోరాటంలో సిపిఎం అండగా నిలిచిందన్నారు.

మైనార్టీలపై దాడులు జరిగిన సమయంలో సిపిఎం నిల బడిం దన్నారు. ప్రస్తుతం బిజెపి పాలనలో మైనార్టీల, క్రిస్టియన్లపై దాడులు పెరుగుతు న్నాయన్నారు. ఈ దాడులను అడ్డుకుంటున్న ఏకైక పార్టీ సిపిఎం ఒక్కటే అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి వంత పాడుతున్న వైసిపి, టిడిపి, జనసేనలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాల న్నారు. సంస్కరణల పేరుతో విద్యుత్తు బిల్లులు పెంపు, ఇంటి పన్ను, కుళాయి పన్ను పెంచేందుకు, చివరకు చెత్త పన్ను విధించేం దుకు వైసిపి మద్దతు ఇచ్చిందన్నారు. బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ తాము అధికా రంలోకి వస్తే మైనార్టీలకు సంబం ధించి 4 శాతం రిజర్వేషన్‌ను తీసి వేస్తామని, తొలగిస్తామని ప్రకటించి ందన్నారు. ఈ ప్రకటనను టిడిపి, వైసిపి, జనసేన నాయకులు ఇప్పటి వరకు ఖండించ లేదని, వీరందరూ కలిసి బిజెపికి మద్దతునిస్తూ అంగీకారం తెలుపుతున్నార న్నారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గుర్తించి మైనార్టీలకు రిజర్వేషన్ ఉండాలని, అందుకోసం సిపిఎం పోరాటం చేస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సిఏఏ చట్టాన్ని తీసుకొచ్చి దేశంలోని రాజకీయ పరిణామాలను కలుషితం చేసేందుకు కుటిల ప్రయత్నం చేస్తుంటే టిడిపి, వైసిపి వ్యతిరేకించడం లేదన్నారు. ఇటువంటి పార్టీలను ఓడించి అనునిత్యం ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేసే సిపిఎం అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు, షేక్ మస్తాన్‌బీ, సిపిఎం నాయకులు టివివి ప్రసాద్, కత్తి పద్మ, నగర కమిటీ సభ్యులు నరసింహ, చిరంజీవి, ఏమేలు, ప్రజానాట్యమండలి నాయకులు పి.వేణు, శాఖ సభ్యులు రాంబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎపి భవిష్యత్తు కోసం తొత్తు..పొత్తు పార్టీలను ఓడిద్దాం

మొదటిపేజీ తరువాయి

చేసిన, వెన్నుపోటు పొడిచి ముంచేసిన పార్టీకి మద్దతు తెలుపుతున్నారన్నారు. దేశంలో మత ఉద్రిక్తతను సృష్టిస్తూ ముస్లిములకు, దళితులకు, క్రిస్టియన్లకు, వెనుకబడిన తరగతులకు ఏమాత్రమూ భద్రత లేకుండా చేస్తున్న బిజెపిని వెనకేసుకొని వస్తూ ప్రజలకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఇటువంటి పార్టీలకు ఓట్లు వేస్తే బిజెపికి ఓట్లు వేసినట్లే అన్నారు. ఆవిధంగా జరిగిందంటే మన రాష్ట్రాన్ని మనమే నాశనం చేసుకున్నట్లు అన్నారు. అందుకని ఈ రెండు పార్టీలను ఓడించి సిపిఎం అభ్యర్థి మూలం రమేష్‌కు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి సూపర్ సిక్స్ పేరుతో చేస్తున్న ప్రచారం సూపర్ సిక్స్ కాదని, చీటింగ్ సిక్స్ అని అన్నారు. గతంలో రాష్ట్రాన్ని పరిపాలించిన టిడిపి పరిస్థితి అందరికి తెలుసని, నేడు కొత్తగా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీతో కలిసి రాష్ట్రం కోసం పొత్తు పెట్టుకున్నానని చెప్పడం దారుణమన్నారు. చంద్రబాబునాయుడు ఒక్కసారైనా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సందర్శించి ఆ కర్మాగారాన్ని ప్రయివేటీకరణ చేయకుండా కార్మికులు చేస్తున్న ఉద్యమానికి, పోరాటానికి సంఘీభావం తెలియజేశారా అని ప్రశ్నించారు. ఇటువంటి వారు రాష్ట్రాన్ని ఏమి ఉద్ధరిస్తారని ఆయన ప్రశ్నించారు. జిల్లాకు, రాష్ట్రానికి ఏమాత్రం పనికిరాని పార్టీల పాలనను చూశామన్నారు. మూలం రమేష్ వంటి అభ్యర్థిని గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే అసెంబ్లీ స్వభావం మారిపోతుందని, కార్మికుల, కర్షకుల తరపున ప్రశ్నించడం సాధ్యమవుతుందన్నారు. శాసనసభలో ప్రజల సమస్యలను ప్రస్తావించి ప్రజల తరుపున నిలిచే సమర్ధవంతమైన నాయకుడు కావాలని, అలాంటి సిపిఎం అభ్యర్థి మూలం రమేష్‌కు ఓటర్లు అధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

23న సిపిఎం అభ్యర్థి నామినేషన్

నగర నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి ఇండియా ఫోరమ్, వామపక్ష పార్టీలు బలపరిచిన అభ్యర్థి మూలం రమేష్ ఈ నెల 23వ తేదీన నామినేషన్ దాఖలు చేస్తున్నారని అభ్యర్థి పరిచయ కార్యక్రమ సభకు అధ్యక్షత వహించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మతోన్మాదులు అధికారంలో ఉండి భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ, దేశాన్ని విచ్చిన్నం చేసే విధంగా ప్రధాని నరేంద్రమోడీ తమ విధానాలను అమలు చేస్తున్నారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాను ప్రకటించకుండా పాలన సాగిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న సమయంలో మతతత్వ పార్టీని అరాచకాలను అడ్డుకొనేందుకు ఇండియా కూటిమిగా ఏర్పడి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టాబడిందన్నారు. నగర నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న మూలం రమేష్‌కు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బాబురావు, సిపిఎం జిల్లా కార్యదర్శి, నెల్లూరు నగర నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న మూలం రమేష్, మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం, సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, విసికె పార్టీ నాయకులు ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామరాజు, బహుజన సమాజ్‌వాద్ పార్టీ నాయకులు నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, మూలి వెంగయ్య, కె.అజయ్‌కుమార్, గోగుల శ్రీనివాసులు, జొన్నలగడ్డ వెంకమరాజు, తుళ్లూరు గోపాల్, సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి మాలకొండయ్య, పౌరహక్కుల సంఘం సీనియర్ నాయకులు అబ్బయ్యరెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్రసాయి, సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య , సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ మస్తాన్‌బీ, పలువురు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

రూ.3,31,845 నగదు పట్టివేత

ప్రజాశక్తి-వెంకటాచలం

వెంకటాచలంలోని స్వర్ణ టోల్ ప్లాజా పక్కనే ఉన్న పోలీస్ చెక్ పోస్ట్ వద్ద బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ వాహనంలో రూ.3,31,845 నగదును గుర్తించి పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. టోల్ ప్లాజాకు సంబంధించిన నగదును బ్యాంకులో డిపాజిట్ చేసేందుకు టోల్ సిబ్బంది ఒక వాహనంలో తీసుకెళ్తుండగా తెలుస్తుంది. పోలీసులు ఎన్నికల సిబ్బంది తనిఖీల్లో పట్టుబడటంతో ఆ నగదును స్వాధీనం చేసుకొని వెంకటాచలం పోలీస్ స్టేషన్లో అప్పగించారు.

అక్రమ మద్యం బాటిళ్ల స్వాధీనం

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని సర్వేపల్లి వద్ద అక్రమంగా తరలిస్తున్న 12 మద్యం సీసాలను బుధవారం ఎస్ఐ రాజేష్ స్వాధీనం చేసుకున్నారు. ఒక వ్యక్తి నుంచి మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

విజయ సాయిరెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

. ప్రజాశక్తి-కందుకూరు

నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయ సాయి రెడ్డి గురువారం సాయంత్రం నాలుగు గంటలకు కందుకూరు నియోజకవర్గం వలేటివారిపాలెంలో పర్యటించనున్నారు. నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థి,ఎమ్మెల్యే అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా జరిగే ర్యాలీలో మీటింగ్లో విజయ్ సాయి రెడ్డి పాల్గొంటారు. అనంతరం మండల స్థాయి పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తారని బుర్రా మధుసూదన యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.

ముందస్తు రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు+స్థానిక పామూరు రోడ్‌లోని బి.అర్.ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్‌లో బుధవారం ముందస్తుగా రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మౌలానా షేక్ రియాజ్ విద్యార్థులతో ప్రత్యేక దువా చేయించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ ఈ రంజాన్ నెలను ముస్లిములు భక్తి శ్రద్ధలతో పవిత్రం గా భావించి ఉపవాస ప్రార్థనలు చేస్తారని, క్రమశిక్షణ,దాతత్వం,ధార్మిక చింతనల కలయికే ఈ రంజాన్ మాసం అని



తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ..రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు,కఠిన ఉపవాస దీక్షలు చేస్తారని..ముస్లింలకి ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, బి.నరేంద్ర బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు

సిటీ: రాష్ట్రంలో జరిగే ఎన్నికలు కీలకమని ఆలోచించి ఓటు వేయాలని...నెల్లూరు అభివృద్ధి మీ చేతుల్లోనే ఉందని... మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరణి తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు నగరం 10 డివిజన్‌లోని అరుంధతీయవాడ తదితర ప్రాంతాల్లో బుధవారం ఆమె పర్యటించారు

రంజాన్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు

సామరస్యానికి, సర్వమానవ సమానత్వానికి, సహృద్భావానికి ప్రతీక రంజాన్ పండుగ అని టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. క్రమ శిక్షణ, ఐక్యత సహనము ను పెంచేలా అల్లాహ్ అనుగ్రహం ఎల్లప్పుడూ అందరిపై ఉండా లని, ముస్లిం సోదర, సోదరీ మణులకు పవిత్ర రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఇంటూరి నాగేశ్వరరావు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



'బుర్రా'ను కలిసిన ఆర్యవైశ్యులు.

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పామూరు రోడ్ లోని వైసిపి కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ను కందుకూరు పట్టణంలోని ఆర్యవైశ్యులు కొందరు కలిసి బుర్రా మధుసూదన్ యాదవ్ కు మద్దతు తెలియజేశారు. ఆర్యవైశ్యులు పట్నంలో ఎదుర్కొంటున్నటువంటి పలు సమస్యలు ఈ సందర్భంగా ఆయన దృష్టికి తీసుకొచ్చారు ముఖ్యంగా పట్టణం ప్రశాంత వాతావరణంలో ఉంటే ఎవరి పనులు వాళ్ళు సజావుగా చేసుకొనుటకు వీలు ఉంటుందని, శాంతి భద్రతలను పరిరక్షించుటకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వారు వినతిని విన్న మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ఆర్యవైశ్య ప్రజలు శాంతికాముకులని సమాజ అభివృద్ధిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని వారి పట్ల ప్రత్యేక గౌరవ మర్యాదలు ఉన్నాయని తెలియజేశారు.కార్యక్రమంలో ఆర్యవైశ్యులు మురారి శెట్టి శ్రీకాంత్, తాళ్లూరి వెంకటేశ్వర్లు,చెక్క వెంకట కేశ్వరరావు, కందగడ్డ వెంకటేశ్వర్లు, వేముల రాము, పాల్గొన్నారు.



'బుర్రా' ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు మూడవ సచివాలయం నాల్గవ వార్డ్ నల్లమల్ల వారి తోటలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కందుకూరు వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రతి ఇంటికి వెళ్లి కందుకూరుని అభివృద్ధి చేసే బాధ్యత నాది హామీ అని సంక్షేమ ప్రదాత సిఎం పరిపాలనలో సంక్షేమ తో పాటు అభివృద్ధి కూడా శరవేగంగా సాగుతుందన్నారు. కందుకూరు పట్టణాన్ని కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి పూర్తి బాధ్యత తీసుకుంటానని ఓటర్లకు తెలియజేశారు. బుర్రా మధుసూదన్ యాదవ్ తనయుడు యువ నాయకుడు బుర్రా వెంకట సాయి మాట్లాడుతూ రాష్ట్రంలో విప్లవాతకమైన మార్పుల్ని జగనన్న ద్వారా సాధ్యమైందన్నారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, శ్రీనివాస దీక్షితులు, చీమకుర్తి కృష్ణారెడ్డి, చనమాల కోటేశ్వరరావు, గణేశం గంగిరెడ్డి, రావులకోలు బ్రహ్మానందం, రేణమాల అయ్యన్న , ఎడ్ల తిరుపాలు రెడ్డి, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు. సచివాలయ కన్వీనర్ శ్రీనివాస్ దీక్షితులు శాలువాతో సన్మానం చేశారు.

పేద పిల్లలకు దుప్పట్లు పంపిణీ.

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు విప్పగుంట రోడ్డులో నివసిస్తున్న నిరుపేద పిల్లలకు జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవాసమితి ప్రధాన కార్యదర్శి శీలం వెంకటేష్ మాట్లాడుతూ దాతల సహకారంతో పేద పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేశామని తెలిపారు.వికలాంగులకు, అనాథలకు, వద్ధులకు, యాచకులకు సేవా కార్యక్రమాలు చేసేందుకు దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించి సేవా సమితిని ముందుకు నడిపించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాసరావు, మైత్రేష్, నితీష్, చరణ్ తేజ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో లబ్ధి



ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

జిల్లాలో ట్రేడ్ యూనియన్ బలోపేతంగా ఉందని అన్ని కార్మిక విభాగాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో వారికి లబ్ధి చేకూరిందని, ఆపార్టీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు ముత్యం గౌడ్ తెలిపారు.బుధవారం నగరంలోని మాగుంట లేఔట్ లో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ట్రేడ్ యూనియన్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.అసంఘటిత కార్మికుల పక్షపాతిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డివారి అభివృద్ధే ధ్యేయంగా తన పాలన సాగించారనిపేర్కొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాదులో అంగన్వాడి కార్యకర్తలను వాటర్ గన్నులతో, గుర్రాలతో దాడి చేయించిన ఘటనను, అసంఘటిత కార్మికులపై బషీర్‌బాగ్‌లో కాల్పులు జరపడం నేటికీ మర్చిపోలేని ఘటనని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదాపు 120 విభాగాల్లో వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ విస్తత స్థాయిలో కృషిచేసి జగన్ మోహన్ రెడ్డిని సిఎం చేసుకునేందుకు కంకణ బద్ధలై ఉన్నారన్నారు.. కోట్లాది రూపా యలతో సంక్షేమ పథకాలు పేదలకు అందించి దేశంలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రోల్ మోడల్ సిఎం అయ్యారన్నారు. ఆర్టీసీ కార్మికులను గత పాలకులు ఎవరూ పట్టించుకోలేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిది వారి సమస్యలను పట్టించుకున్న ఘనత అన్నారు. ఆశ వర్కర్లు, మున్సిపల్ కార్మికులు జీతాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి అన్నారు. అసంఘటిత కార్మికుల లబ్ధి కోసమే నవరత్నాలు ప్రవేశపెట్టారని తెలిపారు. విశాఖ గ్యాస్ దుర్ఘటనలో కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియాతో పాటు యాజమాన్యంపై క్రిమినల్ కేసులు, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు ప్రసాద్ రెడ్డి, రాము, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

'కాకాణికి శిక్ష తప్పదు'



మాట్లాడుతున్న సోమిరెడ్డి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కల్తీ మద్యం, నకిలీ డాక్యుమెంట్లు తదితర కేసుల్లో మంత్రి కాకాణి గోవర్ధ న్ రెడ్డికి జైలు శిక్ష తప్పదని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కోవెరపాలెం గ్రామానికి చెందిన టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో సోమిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి గోవర్ధన్ రెడ్డిపై ఘాటు విమర్శలు సంధించారు. పాత కే సులకు తోడు ఐదేళ్ల వైసీపీ పాలన లో సర్వేపల్లి నియోజకవర్గంలో చేసిన పాపాలన్నీ కాకాణికి శాపాలుగా మారనున్నాయన్నారు. భూ కుంభ కోణాలు, అక్రమ మైనింగ్ తదితర వ్యవహారాల్లోనూ సమగ్ర విచారణ జరిగితే కాకాణికి తిప్పలు తప్పవని తెలిపారు. ఈ నే పథ్యంలో ఎప్పుడు జైలుకు పోతాడో తెలియక కాకాణి వెంట నడిస్తే తమ భవిష్యత్తును పాడుచేసు కోవడమే గాక సర్వేపల్లి నియోజకవర్గానికి ద్రోహం చేసినట్టేనని వైసీపీ నాయకు లు, కార్యకర్తలు ఆందోళన చెందుతు న్నారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం నవరత్నాల పేరుతో ఒక చేత్తో రూ.10 ఇచ్చి, మరో చేత్తో రూ.100 లాగేసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అ భిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో అకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-వెంకటాచలం

వెంకటాచలం పోలీస్ స్టేషన్ బుధవారం ఎస్పి కె.ఆరిష్ హపీజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డు లను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని సూచించారు.ఎన్నికల నియమావళి కచ్చితంగా సిబ్బంది పాటించాలని కోరారు. గ్రామాల్లో అక్రమ మద్యం, నగదు, ప్రలోభపరిచే వస్తువులను అరికట్టాలని, చెక్ పోస్ట్ లను పటిష్టవంతంగా నిర్వహించాలన్నారు. విద్వేషాలు,ొంచ్చగొట్టే వ్యాఖ్యలు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో సిఐ అంకమ్మరావు, ఎస్ఐ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రాకేష్‌పై దాడి అమానుషం



ప్రజాశక్తి-కందుకూరు

విజయవాడ అర్బన్ ఆర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో వెల్లంపల్లి శ్రీనివాస్ అనుచరులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు డూండీ రాకేష్ పై దాడి చేయడాన్ని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు మోదడుగు వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. పోలీసులు కూడా ఏకపక్షంగా వ్యవహరించి డూండి రాకేష్ని కొట్టుకుంటూ మాచవరం పోలీసు స్టేషన్ కి తరలించడం మంచి పద్ధతి కాదన్నారు. ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం లో పార్టీలకతీతంగా వెల్లంపల్లి శ్రీనివాస్ ఆహ్వానించడం మంచి పద్ధతేనని కానీ ఆర్యవైశ్యుడిగా తనకి ఓటేయమని వెల్లంపల్లి శ్రీనివాస్ అడగటం తప్పు లేదని, అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి గొప్పవాడని చెప్పటం మంచి పద్ధతి కాదని వెంకటేశ్వర్లు అన్నారు. అదే సమయంలో ఆర్యవైశ్యుల ఆహ్వానం మేరకు బోండా ఉమా ఆర్యవైశ్య ప్రమాణ స్వీకారానికి వచ్చారని బోండా ఉమా కి వ్యతిరేకంగా నినాదాలు చేయడం మంచి పద్ధతి కాదని వెంకటేశ్వర్లు తీవ్రంగా విమర్శించారు. దీనిపై జరిగిన గొడవలో గొడవ సృష్టించిన వారిని వదిలేసి డూండి రాకేష్ పై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. గతంలో కూడా విజయవాడలో కార్తీక వన సమారాధన జరుగుతుంటే ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ ఆ సమారాధనను అడ్డుకున్నారని, ఈ ఐదు సంవత్సరాల్లో ఇలాంటివి ఎన్నో చేశారని వెంకటేశ్వర్లు తీవ్రంగా ఆరోపించారు. డూండి రాకేష్ పై దాడి చేసిన వెల్లంపల్లి శ్రీనివాస్ వర్గం పై అలాగే ఏకపక్షంగా వ్యవహరించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు మోదడుగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.



కోటంరెడ్డికి స్వాగతం పులకుతున్న దృశ్యం

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

రాష్ట్రంలోని ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారని, వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపి ఇంటికి పంపించాలని ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 34, 35 డివిజన్లలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుదేశం , జనసేన , బీజేపీలను అధికారంలోకి తీసుకురావాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో బలంగా ఉందన్నారు.వైసిపి నాయకుల బెదిరింపులకు వాలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దని ప్రజలకు సేవచేసే వాలంటీర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించమని యథావిధిగా కొనసాగిస్తారన్నారు.వారికి రెట్టింపు జీతాలు పెంచుతామని హామీ చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు.

నవోదయ పరీక్షలో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

నవోదయ ప్రవేశ పరీక్షలో వలేటివారిపాలెం శ్రీ ప్రగతి స్కూల్ విద్యార్థిని దాసరి వెంకట యాక్షిత ప్రతిభ కనబరిచి జవహర్ నవోదయ విద్యాలయం ఒంగోలులో 6వ తరగతిలో సీటు సాధించారు. వలేటివారిపాలెం ప్రగతి పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి తిరుమల.వి అజయ్ బాబు శిక్షణలో ఎలాంటి కోచింగ్ లేకుండానే నవోదయకు ఎంపికవడంపై తల్లిదండ్రులు, గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయుల పనితీరును అభినందించారు.

నేడే రంజాన్ పండుగ

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని ముస్లిం సోదరులు రంజాన్ పండుగ గురువారం జరుపుకోనున్నారు. బుధవారం సాయంత్రం నెలవంక దర్శనం ఇవ్వడంతో బాణ సంచా కాల్చి పరస్పరం శుభాకాంక్షలు తెలుపు కున్నారు. భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు నెల రోజులు ఉపవాసాలు పట్టించారు. రంజాన్ పండుగ సందర్భంగా దక్షిణ భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కసుమూరు మస్తాన్ వలీ దర్గాలో పడమట వాకిలి తెరవనున్నారు. ప్రతి ఏటా ఈ వాకలి తెరుస్తారు. ఈ వాకిలి గూండా దర్గాలోకి వెళ్లి దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దర్గా బోర్డ్ పరిశీలన అధికారి పఠాన్ అస్లాం ఖాన్ తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

పోటీ ప్రపంచంలో మీడియా పాత్ర కీలకమని ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా నిలబడి సమస్యలను పరిష్కరించేందుకు కషి చేయాలని నగర మేయర్ స్రవంతి పేర్కొన్నారు. నెల్లూరు ప్రెస్ క్లబ్ లో బుధవారం ఆమె యూట్యూబ్ ఛానల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీడియా రంగంలో కూడా పోటీ తత్వం విపరీతంగా పెరిగిపోయిందంటారు. అసత్యాలకు తావు లేకుండా, కక్షపూరితంగా వ్యవహరిచకుండా పారదర్శకంగా ప్రసారాలు చేయాలన్నారు. అనంతరం 41వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి మాట్లాడుతూ అసత్య ప్రచారాలకు దూరంగా ఉండి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే ప్రసారాలు చేయడం వల్ల ఎంతో కీర్తి వస్తుందన్నారు. విలేకరులకు ఏ సమస్య వచ్చిన వారికి అండగా ఉంటామన్నారు.

మెట్టప్రాంతం అభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి-మర్రిపాడు



మెట్టప్రాంతం అభివృద్ధి చెందాలంటే త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో మండల ప్రజలు మేకపాటి విక్రమ్ రెడ్డిని గెలిపించడానికి సహకరించాలని వైసిపి నాయకులు ముప్పాళ్ల రాజా కోరారు. 40యేళ్ల రాజకీయ ప్రస్థానంలో మేకపాటి కుటుంబం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మెట్టప్రాంతం నుండి విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు దూర ప్రాంతాలకు వెళ్లేవారన్నారు. గతంలో ఎంపిగా ఉన్న రాజమోహన్ రెడ్డి కృష్ణాపురంలో ఉన్న తన సొంత స్థలాలను జవహర్ నవోదయ విద్యాలయం కోసం ఇచ్చారన్నారు. నేడు ఆ విద్యాలయం నుండి 200మంది కలెక్టర్లు, ఎందరో ఉన్నతస్థాయి ఉద్యోగాలు పొందిన వారున్నారు. మెట్టప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఆనం సంజీవరెడ్డి హైలెవెల్ కెనాల్ సాధన కోసం ఎంతో శ్రమించారన్నారు. ఎంఎల్ఎగా పదవీ బాధ్యతలు చేపట్టిన విక్రమ్ రెడ్డి రెండేళ్లలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మండలంలోని సమస్యలను కనుగొని ప్రజలకు అవసరమైన వాటిని అందించారన్నారు. గ్రామాలలో సిసిరోడ్లు, డ్రెయినేజీలు మంజూరు చేయించారు. అలాగే వైసిపి ప్రభుత్వంలో పేదలకు పలు సంక్షేమ పథకాలు అందించివారి అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిందన్నారు. మండలంలో భూ సమస్యలు పరిష్కరించేందుకు ఎంతో కృషి చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి విక్రమ్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందుతారన్నారు.

23వ వార్డు టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-కావలి



పట్టణం లోని 23వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు ముఖ్య నేతలు టిడిపిలో చేరారు. కావలి పట్టణంలోని 23వ వార్డులో ఆలా శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గంగవరపు శ్రీనివాసులు రెడ్డి, తోట మారుతీరావు, కోట వేణు, కోట సాయి పృథ్వీ నాయుడు, ప్రతాప్, అనీల్, లారీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ లింగిశెట్టి ప్రసాద్, పెద్దిశెట్టి మాల్యాద్రి, సోమిశెట్టి బ్రాహ్మయ్య, తంగిశెట్టి వెంకటేశ్వర్లు, భాస్కర్, వనపర్తి శేఖర్, తేలపల్లి జగదీశ్, అలహరి సందీప్, గుత్తి వనమ్మ, చేజర్ల బాలమ్మ, పొదిలి వెంకటేశ్వర్లు, గుణపాటి చిన్నపరెడ్డి, కొండవీటి సత్యనారాయణ, పొదిలి వెంకమ్మ, తదితరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి టిడిపి – జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా లను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని క్రిష్ణారెడ్డి వారికి హామీనిచ్చారు. ముందుగా వార్డుకు విచ్చేసిన కావ్య క్రిష్ణారెడ్డికి వార్డు నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. స్థానిక రాములవారు, ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమనే విశ్వాసం, కావలిని అభివృద్ధి చేయగలనన్న తనపై నమ్మకంతో టిడిపిలో చేరుతున్న అందరకీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.



ప్రశాంతిరెడ్డి వ్యాఖ్యలు దారుణం

ప్రజాశక్తి-కావలి : కోవూరు నియోజకవర్గంలో వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాపరెడ్డిని ఏకవచనంతో సంబోధించడం, సంస్కారం లేకుండా మాట్లాడడం సరికాదని వైసిపి మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు, 25వ వార్డు మాజీ కౌన్సిలర్ సీతా రామమ్మ, వైసిపి మహిళా నాయకురాళ్లు విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాదాయ శాఖలో పని చేసే నీవు ఇలా మాట్లాడుతున్నా వంటే, నీ ప్రవర్తన ఎటువంటిదో ఆంధ్ర దేశమంతా అర్థమవుతుందన్నారు. సంస్కారానికి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, వైసిపి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మహిళా నాయకులున్నారు.

విశ్రాంత కలెక్టర్ రాజుకు మద్దతివ్వాలి

ప్రజాశక్తి-కావలి

కాంగ్రెస్ తరపున నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేస్తున్న సామాజిక ఉద్యమనేత, నెల్లూరు జిల్లా మాజీ కలెక్టర్ కొప్పోలు రాజుకు అన్ని వర్గాల ప్రజలు మద్దతునిచ్చి గెలిపించాలని దళిత సంఘర్షణ సమితి పిలుపునిచ్చింది. బుధవారం పట్టణంలోని జర్నలిస్టు క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ కొప్పోలు రాజు 1991 నుంచి 1993 వరకు నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా ఉన్నప్పుడు ఆయన సారా ఉద్యమంలో బడుగు వర్గాలు సారాయికి బల్కైపోతున్నారని తెలుసుకొన్నారన్నారు. అక్షరాస్యత లేక పోవడం వలనే ఇలా జరుగుతుందని, సారా ఉద్యమానికి, అక్షర ఉద్యమానికి నాంది పలికారని తెలిపారు. రాజకీయ నాయకులను కాదని ఉద్యమాన్ని నడిపించారని తెలిపారు. అక్షర ఉద్యమంలో అక్షర కళాకారులకు ఆర్థికసాయం చేయడమే కాకుండా ఉద్యమంలో పనిచేసిన వారికి కూడా ఆర్థిక చేయూత ఇచ్చారని తెలిపారు. 70శాతం ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు భూపంపిణీ చేపట్టారని



మాట్లాడుతున్న ఎస్ మల్లి

తెలిపారు. ప్రతి కుటుంబానికి 3 ఎకరాలు భూమి ఉండాలని తానే అధికారులను తీసుకొని, యానాది గుడిసెల వద్దకు వెళ్లి సర్వే చేయించి ఆరోజుకారోజు పట్టా ఇచ్చేవారని తెలిపారు. ప్రతిఒక్క దళిత కాలనీకి గిరిజన కాలనీకి, వెనుకబడిన వర్గాలకు భూపంపిణీ చేయడంలో ఒక ఉద్యమం చేశారని తెలిపారు. ప్రతి దళిత కుటుంబంలోని వారి ఇళ్ల వద్దే అన్నం తిన్నారని తెలిపారు. మాదిగల ఇళ్లల్లోనే భోజనం చేశారని పేర్కొన్నారు. వారి సమస్యలను అక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కారం చేసేవారని తెలియజేశారు. కలెక్టర్ ఎస్.ఆర్.శంకరన్ తర్వాత కొప్పోలు రాజు సేవలు చేశారని తెలియజేశారు. ఆయన ఉద్యమాలలో ముందుండి నడిపించారన్నారు. ఎవరైనా పేదవారు వస్తే ముందుకు వచ్చి అర్జీలు ఇవ్వమని అడిగేవారని తెలియజేశారు. ఇప్పుడున్న కలెక్టర్లు అధికార పార్టీకి దాసోహమై వారు చెప్పిన పనులు చేస్తున్నారని తెలిపారు. పేదవాడికి ఒక అడంగల్ కానీ ఒక ఎకరా భూమి కూడా ఇప్పించలేదన్నారు. ఇప్పుడున్న కలెక్టర్లు రాజును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇప్పుడు వచ్చే కలెక్టర్ అధికార పార్టీ వారికి కాంట్రాక్ట్‌లు ఇవ్వడానికి వస్తున్నారే తప్ప, పేదవారి గురించి పట్టించుకునే కలెక్టర్లు ఎవరు రావడం లేదన్నారు. అటువంటి కలెక్టర్ నెల్లూరు కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందు వల్ల ప్రతిఒక్క బడుగు వర్గాలు మాజీ కలెక్టర్ రాజుకి ఓటు వేయాలని 70వేల ఎకరాలు భూపంపిణీ చేసిన మహానుభావుడు అని తెలియజేశారు. అటువంటి వ్యక్తికి ఉభయ కమ్యూనిస్టులు మద్దతు ఇవ్వడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో చౌటూరి వెంకట రత్నం, జరుగుమల్లి విజయరత్నం, దళిత నాయకులు ఏడుకొండలు జెడ్డా వాసు, తదితరులు పాల్గొన్నారు.

అవాస్తవాలను నమ్మొద్దు..

ప్రజాశక్తి-కావలి



నిన్నటి రోజున (మంగళవారం) తన పేరుతో తన అనుమతి లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థి పసుపులేటికి తాను మద్దతు ఇస్తున్నానని పోస్టులు పెట్టడం నీచమైన సంస్కృతికి దారితీస్తుందని నియోజకవర్గ టిడిఇ నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు ప్రకటనలో ఖండించారు. తాను కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జిగా పార్టీ బలోపేతానికి చేసిన కృషి ప్రజలందరికీ విధితమేనన్నారు. ప్రస్తుతం కావ్య క్రిష్ణారెడ్డిని గెలిపించుకునేందుకు తన శక్తి వంచన లేకుండా చిత్తశుద్ధితో టిఇపి గెలుపే ధ్యేయంగా పని చేస్తున్నానని తెలిపారు. పార్టీలో గందరగోళం సృష్టించేందుకే ఇటువంటి పోస్టులతో కొంతమంది నీచ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దానికి బాధ్యులైన వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని అందరికీ తెలియజేస్తున్నానన్నారు.

ఓటరు సెల్ఫీ బూత్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : కావలి రెవెన్యూ కార్యాలయంలో 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను చైతన్య పరిచేందుకు ఏర్పాటు చేసిన సెల్ఫీ బూత్‌ను బుధవారం కావలి రిటర్నింగ్ అధికారి శీనానాయక్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ప్రారంభించారు. దృఢమైన ప్రజా స్వామ్యం కోసం తప్పనిసరిగా ఓటు వేయాలని ప్రజలకు కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో కావలి, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గాల సెక్టోరల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలింగ్ ముందు, పోలింగ్ రోజును సెక్టోరల్ అధికారుల పాత్ర చాలా కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని పొరపాట్లు లేకుండా ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. మే 13న పోలింగ్ రోజు మాక్‌పోల్ నుంచి చివరి ఓటు వేసే వరకుసెక్టోరల్, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పిఒలు, ఎపిఒల విధులను పూర్తిగా పర్యవేక్షించి పొరపాట్లు లేకుండా బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు.



ఓటరు సెల్ఫీ బూత్ ప్రారంభిస్తున్న కలెక్టర్

కావలిలో అరాచకపాలన

ప్రజాశక్తి-కావలి

కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అరాచకాలకు, దోపిడీ, దౌర్జన్యాలకు చరమగీతం పాడుదామని కావలి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కావలి పట్టణం రెండవ వార్డు గాయత్రి నగర్, ఇస్లాం పేటలో ఆయన ప్రచారం నిర్వహించారు. గాయత్రి నగర్ నలంద స్కూల్ రోడ్డు వద్ద ఆయనకు నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ అరాచకానికి ప్రశాంతతకు మధ్య ఐదేళ్లుగా పోరాటం జరుగుతుందని, కావలి ప్రశాంతత కోసం పోరాడుతున్న టిడిపిని ఆదరించాలని తెలిపారు. ఇప్పటికే సహజ వనరులను దోచేసిన ఎంఎల్ఎను మరోసారి గెలిపిస్తే కావలి అధోగతి పాలవుతుందన్నారు. గ్రావెల్, ఇసుక, భూకబ్జాలతో గత ఐదేళ్లుగా ఎంఎల్ఎ దోపిడీకి అడ్డులేకుండా పోయిందన్నారు. ముస్లిములకు సంబంధించి కబ్జాకు గురైన వక్ఫ్‌బోర్డు ఆస్తులను విడిపించడం జరుగుతుందన్నారు. ఇస్లాం పేటలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ



కావ్యక్రిష్ణారెడ్డి స్వాగతిస్తున్న నాయకులు

ఇచ్చారు. జాబు రావాలంటే బాబు రావాలని అన్నారు. ఇకపై పెన్షన్ రూ.4వేలు ఇస్తామని, ఏప్రిల్ నుండి పెంచిన పెన్షన్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామన్నారు. మహిళలు రాష్ట్రంలో ఎక్కడకు వెళ్లిన ఉచిత ప్రయాణం ఆర్‌టిసిలో కల్పిస్తామన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు, 18యేళ్లు నిండిన ఆడపిల్లలకు నెలకు రూ.1500, రైతులకు ఏడాదికి రూ.20వేలు అందిస్తామన్నారు. ఏ అభివృద్ధి జరిగినా అది కేవలం టిడిపి ప్రభుత్వంలో మాత్రమే అనేది గుర్తించాలన్నారు. ఎంఎల్ఎగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, వార్డు నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

'ఉదయగిరి'ని అభివృద్ధి చేస్తా..

ప్రజాశక్తి-ఉదయగిరి



ఇఫ్తార్‌విందులో పాల్గొన్న కాకర్లసురేష్

ఉదయగిరి అభివృద్ధితో పాటు మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి చూపుతామని తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో కాకర్ల సురేష్ ప్రచారం నిర్వహించారు. ముందుగా ప్రతి షాపునకు తిరిగి తనను గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను అందిస్తామని పథకాల మేనిఫెస్టోను ప్రచారం చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోమారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గం లోని సమస్యలు తీరి అభివృద్ధి చెందాలంటే తనను గెలిపించాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి జ్యోష్ణ మాట్లాడుతూ మహిళలపై రాష్ట్రంలో జరుగుతున్న దాడులను ఖండించారు. తెలుగుదేశం ప్రభుత్వాన్ని గుర్తించుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు మహిళ తెలుగుదేశం కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందుకు హాజరై మత పెద్దలు కాకర్ల సురేష్ అత్యధిక మెజారిటీతో గెలవాలని ప్రత్యేకత ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫేక్ రియాజ్, సీతారాంపురం మాజీ జెడ్పిటిసి కలివేల జ్యోతి, తెలుగు మహిళ అధ్యక్షురాలు అక్కమ్మ, శైలజ, టిడిపి నాయకులు అలిజన్ ఇలియాజ్ ఖాన్ సా, అగర సుబ్రహ్మణ్యం, నరసింహులు, పెద్ద మసీద్ కమిటీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు



మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 809పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా వీటిలో 784పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 15పొగాకు బేళ్లను తిరస్కరించారన్నారు. వాటిలో ఎన్ఎస్10ఎన్ బి04సిఆర్ 01ఉన్నాయని తెలిపారు. అధిక బరువుతో ఉన్న 10పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారన్నారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.235కాగా కనిష్ఠ ధర రూ.222, సగటు ధర రూ.230.26 నమోదైందన్నారు. వేలంలో 15మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారన్నారు.



చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నందున నిత్యం అనేక అవసరాల నేపథ్యంలో, ఆత్మకూరు పట్టణానికి అధిక సంఖ్యలో రాకపోకలు వస్తున్న దృష్ట్యా మున్సిపల్ బస్టాండుకు దగ్గరలో ఉన్న సచివాలయం వద్ద పుచ్చులపల్లి సుందరయ్య మంచినీటి చలివేంద్రాన్ని ఆత్మకూరు కెవిపిఎస్ నాయకులు ఆత్మకూరు నాగయ్య ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి ఆర్భాటాలు లేకుండానే ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నాగయ్య మాట్లాడుతూ పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని వారి దాహార్తి తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కౌలు రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు, ఎపి రైతు సంఘం మండల కార్యదర్శి లక్కు కృష్ణ ప్రసాద్, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, నాయకులు ఎం.నాగేంద్ర, తదితరులున్నారు.

సెక్టోరల్ ఆఫీసర్ల పాత్ర కీలకం

- ఎన్నికల నోటిఫికేషన్ నుంచి పోలింగ్ ముగిసే వరకు బాధ్యతగా పనిచేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.హరినారాయణన్

ఎన్నికల ప్రక్రియలో సెక్టోరల్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకమని, పోలింగ్ ముగిసే వరకు బాధ్యతాయుతంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ సూచించారు. బుధవారం కావలి రెవెన్యూ డివిజన్ ఎన్నికల అధికారి కార్యాలయంలో కావలి, కందుకూరు సెక్టోరల్ అధికారులకు కలెక్టర్ ఎన్నికల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులు అందరూ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఎటువంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ రోజు మే 13న పూర్తిస్థాయిలో ముగిసే వరకు సెక్టోరల్ అధికారులు అత్యంత అప్రమత్తంగా తమ విధులను నిర్వహించాలన్నారు. తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వివరాలు, రూట్‌మ్యాప్‌లను పూర్తిగా సిద్ధం చేసుకోవాలన్నారు. పోలింగ్‌కు ముందు, పోలింగ్ జరిగేటప్పుడు, పోలింగ్ తరువాత ఈ మూడు ప్రక్రియలు చాలా ప్రధానమని, అలాగే ఈవిఎంల మేనేజ్మెంట్‌పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఓటర్లకు డోర్ టు డోర్ ఓటరు స్లిప్పులను బూత్ లెవల్ అధికారుల ద్వారా అందించే బాధ్యత సెక్టోరల్ ఆఫీసర్లదే అని తెలియజేశారు. పోలింగ్‌కు 48 గంటల ముందు ప్రిసైడింగ్ ఆఫీసర్లు, సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద అప్పగించే ఈవిఎంలు, స్టేషనరీ నుంచి పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ సెంటర్ల వద్ద అందించే ప్రక్రియ వరకు సెక్టోరల్ ఆఫీసర్లదే పూర్తి బాధ్యత అన్నారు. అన్ని రకాల సర్టిఫికెట్లను పూర్తిగా చెక్ చేసుకుని రిసెప్షన్ సెంటర్లో అందజేయాలన్నారు. సెక్టోరల్ అధికారులు, పోలీసు అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు ఏ చిన్న సమస్య ఏర్పడినా ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారులకు తెలిపి, తగిన పరిష్కారం చేయాలన్నారు. తమ పరిధిలోని సెక్టోరల్ ఆఫీసర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి ఎటువంటి పొరపాట్లు లేకుండా చూడాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముందుగానే పూర్తి చేసుకునేలా సన్నద్ధం కావాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ ముగిసేలా తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. శిక్షణా కార్యక్రమంలో కావలి, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు శీనా నాయక్, విద్యాధరి, కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.



విక్రమ్‌రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గంలో ఎంఎల్ఎగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని మళ్లీ అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నామని ఆత్మకూరు రూరల్ మండల వైసిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం నెల్లూరులోని మేకపాటి నివాసంలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నాయకులు అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి భిక్షతో ఆత్మకూరు మండలాధ్యక్షుడిగా ఎన్నికైన కేతా వేణుగోపాల్ రెడ్డి డబ్బుకు ఆశపడి ఉన్నత హోదా కల్పించి సమాజంలో గుర్తింపు తెచ్చిన మేకపాటి కుటుంబానికే వెన్నుపోటు పొడవడం చాలా బాధాకరమన్నారు. ఆయన పార్టీ మారినప్పటిక ఆయన స్వగ్రామం నుండి మరింత మంది నాయకులు ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డిని కలిశారని, గతంలో కన్నా అత్యధిక మెజారిటీ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇలాంటి వారి వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని తెలియజేశామన్నారు. గతంలో 2019 ఎన్నికల సమయంలో ఓ నాయకుడు డబ్బు మూటలతో ఆత్మకూరు నియోజకవర్గంలో పోటి చేసేందుకు వచ్చారని, ఆయనను సైతం తమ సమిష్టి బలంతో చిత్తుగా ఓడించినట్లు తెలిపారు. ఇప్పుడు మరో నాయకుడు మరిన్ని డబ్బు మూటలతో వచ్చి ఆత్మకూరు నియోజకవర్గంలో అమ్ముడుపోయే వారందరిని కొనుగోలు చేస్తున్నారని, ఇలాంటి వారి వల్ల పార్టీకే కాదు ఏం నష్టం లేదన్నారు. ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పార్టీ మారినందువల్ల తమకు ఎటువంటి నష్టం లేదని, ఇంకా పలు గ్రామాల్లో నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో విక్రమ్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు ప్రతి గ్రామంలో ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో కంటే అత్యధికంగా మెజారిటి వచ్చేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్రనాయుడు, పిఎసిఎస్ చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, సర్పంచ్‌లు సూరం ప్రసాద్ రెడ్డి, బొలిగర్ల వెంకటేశ్వర్లు, మాలేపాటి సతీష్ నాయుడు, చెర్లోయడవల్లి మాజీ సర్పంచ్ కోదండ రామిరెడ్డి, నాయకులు గడ్డం శ్రీనివాసులరెడ్డి, ముక్కమళ్ల రఘురామిరెడ్డి, బలరామిరెడ్డి, వెంకటరెడ్డి, రాజారెడ్డి తదితరులున్నారు.

ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మాట్లాడుతున్న ఆర్‌డిఒ కె.మధులత

రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఆత్మకూరు నియోజక వర్గంలో ఎలాంటి అవకతవకలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో పకడ్బంధీగా ఎన్నికల ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆత్మకూరు ఆర్‌డిఒ కె.మధులత పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో ఆమె ఛాంబర్లో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులు కాంట్రాక్ట్ సిబ్బంది ఏ పార్టీల తరపున పాల్గొన్నా వారిపై కఠిన చర్యలు తప్పవని ఆమె అన్నారు. ఈ విషయం ఎన్నికల తేదీ ప్రకటన వెలువడక ముందే అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు సమాచారం తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఆత్మకూరు అధికారులకు సమాచారం తెలియజేసినట్లు తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో పలువురు ఉద్యోగులు నిబంధనలు అతిక్రమించిన వారిని సస్పెండ్ చేసినట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సిబ్బందికి ఇప్పటికే తొలి విడత శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. 70యేళ్ల పైబడిన వారికి ఓట్లు ఇళ్ల వద్దే పోలింగ్ చేసేలా ఈసీ ఆదేశాల మేరకు సంబంధిత ఫారంలో నమోదు చేయించు కున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో జరుగుతున్న ఖర్చులను ఆయా పార్టీల ఖాతాల్లో నమోదు చేసినట్లు ఇందుకు సంబంధించి వీడియో సైతం తీస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినప్పటినుండి ఎన్నికల ప్రచార ఖర్చును ఆయా అభ్యర్థుల ఖాతాల్లో నమోదు చేయనున్నట్లు ఈ తేడాను అభ్యర్థులు గమనించాలన్నారు. దాని విషయమై రాజకీయ నాయకులతో గతంలోనే జరిగిన సమావేశంలో తెలియజేసి నట్లు ఆమె తెలిపారు. ప్రజలు తమ ఓటును నిర్భయంగా ఫాలో చేసుకోవచ్చని ఆమె వివరించారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



సేవ చేసిన వాళ్లను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని ఏ ఇంటికి పోయిన ఆదరిస్తున్నారని టిడిపి నాయకులు అన్నారు. బుధవారం పట్టణంలోని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆత్మకూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 22, 23వ వార్డులో టిడిపి నాయకుడు చెరుకూరు ప్రసాద్ నాయుడు 23వ వార్డు కౌన్సిలర్ మాదాల శ్రీనివాస నాయుడు, టిడిపి నాయకుడు వెంకటేశ్వర నాయుడు, ఆత్మకూరు నియోజకవర్గం తెలుగు యువత మాజీ అధ్యక్షుడు చెరుకూరు తిరుపతి నాయుడు, యూనిట్ ఇన్‌ఛార్జి లగుతోటి ప్రసాద్, బూత్ లెవెల్ ఏజెంట్ చెరుకూరి తిరుపతి నాయుడు వెంకటేష్ విష్ణు రాంబాబు సురేష్ వెంకటేశ్వర్లు ప్రసాద్ లోకేష్ తిరుపతి వెంగళరావు, కార్యకర్తలు యువత ఆధ్వర్యంలో శంఖారావం సూపర్ సిక్స్ గురించి వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఈ మేరకు వారు నెల్లూరు పార్లమెంటు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ప్రచారం నిర్వహిస్తున్న దగ్గుమాటి సంహిత

13వ వార్డులో ప్రచారం

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని 13వ వార్డ్ పుల్లారెడ్డి నగర్, రాంమూర్తిపేట ప్రాంతాల్లో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, స్థానిక నేతలతో కలిసి టిడిపి కూటమి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి కుమార్తె దగ్గుమాటి సంహిత గడప గడపలో అభివాదాలు చేస్తూ బుధవారం ప్రచారం నిర్వహించారు. తన తండ్రి కావ్య క్రిష్ణారెడ్డిని ఎంఎల్ఎగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపిగా గెలిపించాలని సంహితా రెడ్డి విజ్ఞప్తి చేశారు. గెలిచాక ఏడాదిలోగా స్థానికంగా మౌలిక వసతుల పరంగా సమస్యలు పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

చిలకపాడులో 'రచ్చబండ'

ప్రజాశక్తి-మర్రిపాడు



మాట్లాడుతున్న మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి

మండలంలోని శెట్టిసముద్రం, చిలకపాడు గ్రామాల ప్రజలతో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి బుధవారం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఐదేళ్లు చంద్రబాబునాయుడు పాలన చూశారని, అనంతరం వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పాలన చూశారని, ప్రజలే ఈ ప్రభుత్వాలు వ్యత్యాసాన్ని గమనించి రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలలో కష్టజీవులు, సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగైన విషయం ప్రతి గ్రామంలో తెలుస్తుందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఒక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని చెబుతూ ప్రజలను మభ్యపెట్టి తమ వారిని వృద్ధిలోకి తెచ్చుకున్నారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు, ప్రతి ఇంట్లో సంక్షేమాన్ని అందించేలా పాలన సాగించారని వివరించారు. 2014లో మూడు పార్టీలు పొత్తులు పెట్టుకుని రాష్ట్రంలో అధికారం చేపట్టాయని, అప్పట్లో 600 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన విషయం ప్రజలెవ్వరూ ఇంత వరకు మరచిపోలేదని, 2019లో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి బుద్ధి చెప్పారని, మళ్లీ 2024 ఎన్నికల్లో మూడు పార్టీలు పొత్తులతో వస్తూ హామీలు ఇస్తున్నారని, ప్రజలు వారికి సరైన తీర్పు ఇస్తే మళ్లీ కనిపించరని పేర్కొన్నారు. మెట్ట ప్రాంతం సస్యశ్యామలం చేసేందుకు హైలెవల్ కెనాల్ పూర్తి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మేనిఫెస్టోలో చేర్చాలని కోరి ఉన్నామని, రానున్న మూడేళ్ల కాలంలో దానిని పూర్తి చేసి మన నియోజకవర్గంతో పాటు ఉదయగిరి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం ఖాయమన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎంపి విజయసాయిరెడ్డి ప్రజాక్షేత్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పూర్తిగా అవగాహన తెలిసిన వారని, ఆయనతో పాటు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి సైతం ప్రజల సమస్యలు పూర్తిగా తెలుసుకున్నారని, వీరిద్దరిని రానున్న ఎన్నికల్లో గెలిపిస్తే మెట్ట నియోజకవర్గాలు ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధిలోకి వస్తాయన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ సుబ్బిరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ మాధవరెడ్డి, బూదవాడ సొసైటీ చైర్మన్ సుబ్బారెడ్డి, ఎంపిటిసి హాజరత్ రెడ్డి, నాయకులు రాచాల శ్రీనివాసులు యాదవ్, రామకృష్ణారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, సిరిపిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఖాన్సా వలీ, మోహన్ రెడ్డి, రవీంద్రబాబు, మౌలాళి, బిజివేముల వెంకటరెడ్డి, కొండయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ విశ్వనాథ్‌రెడ్డి

కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి-మర్రిపాడు

సార్వత్రిక ఎన్నికలు దృష్ట్యా జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బాట, సింగనపల్లి, చాబోలు గ్రామాల్లో కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించారు. ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ఓటర్లను చైతన్యవంతులను చేశారు. ప్రజల్లో ఉన్న భయాన్ని పోగొట్టి రాజ్యాంగం కల్పించిన ఓటును ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు.



రమణారెడ్డికి మేకపాటి నివాళులు

ప్రజాశక్తి-ఉదయగిరి

వైసిపి సీనియర్ నేత కండ్లగుంట రమణారెడ్డి మృతదేహానికి మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి, నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి నివాళులర్పించారు. బుధవారం దుత్తలూరు మండలంలోని స్థానికంగా అనారోగ్యంతో మరణించిన వైసిపి సీనియర్ నాయకులు కండ్లగుంట రమణారెడ్డి మృతదేహానికి పూల మాలలేసి నివాళు లర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాబోవు రోజులో వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-బిట్రగుంట



బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ల్యాబ్ ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ల్యాబ్‌ను డాక్టర్ సిహెచ్ ప్రదీప్ రెడ్డి డీన్, వి ఐ టి అమరావతి యూనివర్శిటీ, అనురాధ తోట సిఇఒ, బ్లాక్ బక్స్ ఇంజనీర్స్ ప్రయివేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు అతిథులుగా విచ్చేసి ల్యాబ్‌ను ప్రారంభించారని, ల్యాబ్ వల్ల విద్యార్థిని, విద్యార్థులకు ఇన్నోవేషన్, టెక్నికల్‌లో కొత్తగా వచ్చే విషయాలను త్వరగా నేర్చుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. ఈ ల్యాబ్ వల్ల కొత్త, కొత్త ప్రాజెక్టులు విద్యార్థులు చేసుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ల్యాబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.సత్యనారాయణ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్ వి రమణారెడ్డి, అని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలం లోని జగదేవిపేట గ్రామంలో వైసిపి నాయకులు బట్టేపాటి నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో జగదేవి పేట, ముదివర్తిపాలెంకు చెందిన దాదాపు 200 కుటుంబాలు వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సమక్షంలో టిడిపిని వీడి వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమర్ రెడ్డి కండువాలు కట్టి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ముదివర్తిపాలెం, జగదేవిపేట గ్రామస్థులు వైసిపిలో చేరడం సంతోషంగా ఉందన్నారు. మండలంలోనే వైసిపికి అత్యధిక మెజార్టీ తెచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ రాష్ట్ర పశుగణాభి వృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, జొన్నవాడ ఆలయ చైర్మన్, వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-సీతారామపురం

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సేవలు రాష్ట్రానికి అవసరమని రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని చేసుకుందామని ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రామారావు తెలిపారు. మంగళవారం రాత్రి మండలంలోని బసినేనిపల్లి, సీతారామపురం గ్రామాలలో పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ కోసం టిడిపి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందని, రాష్ట్ర ప్రజలు నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. మైనార్టీల అభివృద్ధికి టిడిపి నిరంతరం శ్రమిస్తుందని, రాష్ట్రంలోని మైనారిటీ సోదరుల మొగ్గు టిడిపి వైపు ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతల శీను, గాజులపల్లి చంద్రారెడ్డి, పిడుగు రమేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట



ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమాన్ని అందజేశారని, ఆ సంక్షేమ పాలన కొనసాగేందుకు ప్రజలే స్టార్ క్యాంపెయినర్లుగా మారి ప్రతి ఒక్కరిని వైసిపిని గెలిపిస్తాయని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని జమ్మవరం, కాకర్లపాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లిన ఎంఎల్ఎ మేకపాటి వైసిపి ఎంపి, ఎంఎల్ఎ అభ్యర్థులను గెలిపించా లని కోరారు. అనంతరం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ జమ్మవరం పంచాయతీకి రూ.1.20 కోట్లు అభివృద్ధి నిధుల కోసం అందజేశామన్నా రు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి డిబిటి, నాన్ డిబిటిల రూపంలో రూ.13.88 కోట్లు వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు అందజేసినట్లు వివరిం చారు. 38మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారని, చుక్కల భూములు 60 మంది రైతులకు 182 ఎకరాల్లో సమస్యను పరిష్కరించి నట్లు తెలిపారు. అదేవిధంగా 37 మంది రైతులకు సాదాబైనామా 38 ఎకరాల్లో సమస్యను పరిష్కరించామ న్నారు. నోషనల్ ఖాతాలు 63మందికి సమస్యలు పరిష్కరించినట్లు వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం ఇంతటి అభివృద్ధిని ప్రజలకు అందజేయలేదన్న విషయం ప్రజలే గమనించాలన్నారు. ప్రతిపక్ష పార్టీ హయాంలో కనీసం 10శాతం కూడా అభివృద్ధికి నిధులు మంజూరు కాలేదని, సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్ లాంటి శాశ్వత భవనాల ఏర్పాటుతో గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉంచేలా జగనన్న చేశారన్నారు. జమ్మవరం పంచాయతీలో ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన వాటర్ ప్లాంట్, పాఠశాలకు అదనపు గదులు, రైతులకు అవసరమైన కాలువ పనులతో పాటు ఇతర మౌళిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పిస్తామని వివరించారు. గత ఐదు సంవత్సరాల్లో ఏం చేశారో వివరించామని, వచ్చే ఐదేళ్లలో ఏం చేస్తామో తెలియజేస్తున్నామన్నారు. ఇదే కూటమి గతంలోనూ ప్రజలకు అనేక హామీలను ఇచ్చిందని, మీ వద్దకు వచ్చిన వారికి ఆ హామిల అమలు విషయమై ప్రశ్నించి ఆ తరువాత ఇప్పుడు జగన్ననకు మించి ఏం చేస్తారో చెప్పాలని ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలన్నారు. గతంలో జగనన్న సంక్షేమ పథకాల గురించి, వలంటీర్ల వ్యవస్థ గురించి అర్థం పర్థం లేకుండా మాట్లాడిన వారే ప్రస్తుతం వాటినే అమలు చేస్తామని వస్తున్నారని, దానిని బట్టి ప్రజలే అర్థం చేసుకుని జగనన్న సంక్షేమాన్ని ఆదరించి 175కు 175 స్థానాల్లో విజయం సాధించే విధంగా ఆశీర్వదించాలని కోరారు.

పల్లిపాడులో ప్రచారం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని పల్లిపాడు గ్రామంలో వేమిరెడ్డి నీలిమారెడ్డి ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ మరియు వేమిరెడ్డి ట్రస్టు ద్వారా ప్రజలకు చేసే సేవలను తెలిపారు. ఎంఎల్ఎ అభ్యర్థిగా ప్రశాంతి రెడ్డిని, ఎంపి అభ్యర్థిగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పొన్నాబోయిన చెంచు కిషోర్, చింతపంటి వెంకటరమణయ్య, నెల్లూరు రవీందర్ రెడ్డి, దార్ల సుబ్రహ్మణ్యం, గిరిబాబు, ఏడుకొండలు, అధికసంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్ రాజీనామా..

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని బూదవాడ గ్రామ సచివాలయం పరిధిలో వలంటీర్‌గా సేవలందిస్తున్న కాకర్ల శ్రీనివాసులు వలంటీర్ పోస్టుకు రాజీనామా చేసిన పత్రాన్ని పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పాల్గొని నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన మేకపాటి విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడమే ధ్యేయంగా కృషి చేయనున్నట్లు తెలిపారు.

వైసిపిలో చేరలేదు..

- మూలకట్ట సంఘం వాసుల ఆవేదన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



మాట్లాడుతున్న మూలకట్ట సంఘం వాసులు

మండలంలోని సోమరాజు పల్లి మాజరా మూలకట్ట సంఘం వాసులు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము వైసిపిలో చేరలేదని తాము బతుకు తీరు నిమిత్తం రూ.300 కూలికి వైసిపి ప్రచార నిమిత్తం వెళ్లామని కానీ తమను ప్రసన్నకుమార్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరినట్లు కొన్ని కథనాలు రావడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తాము ఏ పార్టీలో చేరలేదని, బతుకుదెరువు నిమిత్తమే వెళ్లామని తమకు ఎవరు పని చేస్తే వారికి తమ ఓటు వేస్తామని మూలకట్ట సంఘం వాసులు మీడియా ముఖంగా తెలిపారు. కార్యక్రమంలో సోమరాజుపల్లి మాజీ సర్పంచ్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-వరికుంటపాడు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మండలంలోని యర్రంరెడ్డిపల్లి గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ ఎస్.పవన్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఫ్ఎక్యూ నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని మహీంద్ర, ఎన్‌టిజె-4, ఎన్‌టిజె-5, సిఎస్‌వి-24ఎస్ఎస్ వంటి జొన్న రకాలను సాగు చేసిన రైతుల నుండి ఒక క్వింటా ధర రూ.3180 చొప్పున, ఒక రైతుకు ఐదు ఎకరాల పరిమితితో కొనుగోలు చేయబడునని తెలియజేశారు. ఈ కొనుగోలు ప్రక్రియను మార్క్‌ఫెడ్, జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ, నెల్లూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని మండలంలో జొన్న సాగు చేసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్ రావు, మార్క్‌ఫెడ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వేణు, మండల వ్యవసాయ అధికారి రవికుమార్, యర్రంరెడ్డిపల్లి రైతులు పాల్గొన్నారు.

నాడు - నేడు పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఇఒ

ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల తరగతులు, మనబడి నాడు-నేడు పనులను ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలీ పరిశీలించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దళితవాడలో భవిత కేంద్రంలోని ప్రత్యేక అవసరాలున్న విద్యార్థుల తరగతులు, నాడు-నేడు పనులను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులను తాము దివ్యాంగులం అనే భావన వారి మనసులో రాకుండా వారిని ప్రేమతో ఆప్యాయంగా పలకరిస్తూ విద్యాబుద్ధులు నేర్పించాలని తెలియజేస్తూ హియరింగ్ విద్యార్థులతో సైన్ లాంగ్వేజీలో వారి పేర్లు రాయించారు. స్వర్ణ టోల్‌ప్లాజా వారు అందించిన సైక్లింగ్ వాకరు, ఫిజియోథెరపీ ఎక్సర్సైజెస్ బాల్స్, రోలర్స్ తదితర వస్తువులను స్వయంగా పరిశీలిస్తూ ఐఇఆర్‌టి టీచర్స్ దివ్యాంగులైన పిల్లలచే ఈ పరికరాలను ఉపయోగిస్తూ వారు శారీరకంగానూ మానసికంగానూ దృఢంగా ఉండే విధంగా తయారు చేయాలని పలు సూచనలు చేశారు. అలాగే మనబడి నాడు-నేడు పనులను పరిశీలిస్తూ ముఖ ద్వారాన్ని అందంగా ఉండే విధంగా రూపొందించాలని పనులలో నాణ్యమైన వస్తువులను వాడుతూ నాణ్యతతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ప్రధానోపాధ్యా యులకు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంను పరిశీలించి 50 వయస్సు గల విద్యార్థులు అందరినీ ఒకటవ తరగతి చేర్పించాలన్నారు. పాఠశాల, భవిత కేంద్రం అన్ని రికార్డులను పరిశీలిస్తూ సిబిఎ, ఎస్ఎ 2 పరీక్షల తర్వాత జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి ప్రతి విద్యార్థికి ప్రోగ్రెస్ కార్డులను అందించి ఏప్రిల్ 23వ తేదీ నాడు పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిని తెలియజేయా లన్నారు. ప్రమోషన్ చార్టులు రెండు కాపీలను మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయానికి చేర్చాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్, రామకృష్ణారెడ్డి, నరసింహులు, బోసు, నందిని పాల్గొన్నారు.

మద్యం పట్టివేత



ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని బసినేనిపల్లి గ్రామంలో బుధవారం బెల్టు దుకాణంపై దాడి చేయగా అక్రమంగా మద్యాన్ని విక్రయించేందుకు నిల్వ ఉంచిన 13 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ పత్తిపాటి అనూష తెలిపారు. బెల్టు షాపు నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు. అక్రమంగా మద్యం తరలించినా, విక్రయించినా వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

'కావలి'ని అభివృద్ధి చేస్తా..

ప్రజాశక్తి-బిట్రగుంట



ఒక అవకాశం ఇస్తే కావలి నియోజకవర్గం రూపురేఖలు మారుస్తానని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలో నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఎంఎల్ఎ అభ్యర్థిగా తనను, ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని అభ్యర్థించారు. స్థానిక ఎంఎల్ఎ అరాచకాలు అంతమొందించడానికి టిడిపికి ఓటు వేయాలన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, అభివృద్ధి లేదని తెలిపారు. వైసిపికి ఓటేసి మరోసారి మోసపోవద్దని, సంపద సృష్టించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుందామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్, మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు ఎల్.సుధీర్ బాబు, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి ఎల్ మాధవరావు, బిజెపి మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు అహ్మద్ బాషా, మాజీ మండల అధ్యక్షుడు రవికుమార్, సీనియర్ నాయకులు తిరుమలేష్, రాయి విజయ్ యాదవ్, సన్యాసి శ్రీధర్, పేట శ్రీధర్, పెండ్లి రాజేష్, చిలక జయరాం పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు

ప్రజాశక్తి-సంగం



సంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఖాదర్ వలీ ఆకస్మికంగా పరిశీలించారు. పిహెచ్‌సి స్థానిక వైద్యాధికారితో కలిసి ఫార్మసీ విభాగాన్ని, వ్యాక్సిన్ నిల్వ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్థానిక ఫార్మసీ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ నుండి టిబి మెడిసిన్‌కు సంబంధించిన వివరాలను అడిగి, మండల పరిధిలో టిబి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. బిసిజి అడల్ట్ సర్వే, ఎన్‌ఎల్‌ఇపి సర్వే తీరు తెన్నుల గూర్చి సమీక్షించారు. వేసవి కాలంలో తీసువాల్సిన చర్యల గురించి సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ అశోక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సునీత ఎన్నిక

ప్రజాశక్తి-అనంతసాగరం : మాజీ ఎంపిపి మునగపాటి సుబ్బరాజు సతీమణి మునగపాటి సునీతను మండల టిడిపి అధ్యక్షురాలుగా నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి బుధవారం ప్రకటించారు. మండల టిడిపి అధ్యక్షుడు వైసిపి కండువా కప్పుకున్నారు. అధ్యక్ష పదవి ఖాళీగా ఉండడంతో ఆనం ఆలోచించి బిసి వర్గానికి చెందిన మునగపాటి సునీతను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మునగపాటి సునీతను నాయకులు అభినందించారు.

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-కలిగిరి

రాష్ట్రంలో అభివృద్ధేమీ జరగలేదని, అంతా శూన్యమని టిడిపి నేతలు పేర్కొన్నారు. కలిగిరి పట్టణంలో పల్లెపల్లెకు కాకర్ల ప్రచార భేరి కిక్కిరిసింది. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలతో పాటు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎన్నికల ప్రచార భేరిలో నెల్లూరు ఉమ్మడి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్, మాజీ ఎంఎల్‌ఎ కంభం విజయ రామిరెడ్డి కలిగిరి ప్రధాన రహదారి వెంబడి ప్రచారం నిర్వహించారు. ప్రతి షాపు వద్దకు వెళ్లి తెలుగుదేశాన్ని ఆదరించాలని అభ్యర్థించారు. అనంతరం ప్రచార రథంపై అభివాదం చేస్తూ ప్రధాన రహదారుల వెంబడి రోడ్ షో నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అభ్యర్థులు మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ఎక్కువ శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని సాగునీరు లేక బంజర భూముల సైతం బీడు భూములుగా మారాయన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్, సోమశిల హై లెవెల్ కెనాల్ ద్వారా నీటిని ఉదయగిరి ప్రాంతానికి తీసుకొచ్చి వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం మాటల ప్రభుత్వమని చేతల ప్రభుత్వం కాదన్నారు. కల్తీ మద్యం అమ్మి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. ఇసుక మైనింగ్ దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నారు. ప్రశ్నిస్తే ఎంతటి వారినైనా హతం చేసే దానికి వైసిపి నాయకులు బరితెగించారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో పరుగులు పట్టాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఒక అవకాశం ఇవ్వండి అని అడిగితే రాష్ట్ర ప్రజలు వైసిపిని గెలిపిస్తే రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. బటన్ నొక్కుతున్నానని చెప్పి పది రూపాయలు ఇచ్చి రూ.100 లాగుతున్నారన్నారు. 5సంవత్సరాల కాలంలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో చేసింది శూన్యమన్నారు. వలంటీర్లకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వస్తే గౌరవ వేతనం రూ.10వేలు ఇస్తామని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఇల్లు లేని పేదవారికి ఒక ఇళ్లయినా కట్టించి ఇచ్చారా అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లకు దోచి పెట్టేందుకే పేదలకు ఇళ్ల పేరిట జగన్నాటకం ఆడుతున్నారన్నారు. పునాదిరాళ్లకే అవి పరిమితమయ్యాయని తెలిపారు. ప్రజా సేవకులైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, కాకర్ల సురేష్ అనే తనను గెలిపించాలని ప్రార్థించారు. ముందుగా బ్యాండ్ మేళం బాణా సంచాలు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. కలిగిరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో కలిగిరి నాయకులు యజమాలతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కాకర్ల సురేష్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకట కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కాకు మహేష్, బిసి సెల్ అధ్యక్షులు గంజాం రాఘవేంద్ర, సీనియర్ నాయకులు బొల్లినేని రామారావు, జి శ్రీనివాసులు నాయుడు, మల్లినేని హుస్సేన్ నాయుడు, భాషిం నరసింహనాయుడు, నోటి మాల్యాద్రి రెడ్డి, సిహెచ్ తాతయ్య, వెంగప నాయుడు, ఉసా మధు, ఉస మాల్యాద్రి, స్వర్ణ కొండయ్య, బొగ్గవరపు వేణు, కొండపల్లి వెంకట్రావు, జిర్రా పెద్ద అంకిరెడ్డి, షేక్ జిలాని భాషా, జనసేన ఉదయగిరి ఇన్‌ఛార్జి కొట్టే వెంకటేశ్వర్లు, నాయకులు నీలి ఓబయ్య, కోసూరి సురేష్, బండారు గోవిందయ్య, ఈర్నాల కష్ణవంశీ, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి అభ్యర్థులు



టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల గ్రామానికి చెందిన వైసిపి నేత పిండికి శీను తెలుగుదేశం నాయకులు యోగు పెంచలయ్య, పార్థసారథి నాయుడు, చల్లా నర్సారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరులో ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు పిండికి శీను మాట్లాడుతూ ఆనం రామనారాయణరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విజయానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పొంగూరు మురళి, మైనార్టీ నాయకులు సయ్యద్ అబ్దుల్ రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

'కావలి' అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజవర్గం అభివృద్ధి చెందాలంటే కేవలం కావ్య క్రిష్ణారెడ్డితో సాధ్యమని టిడిపి బిసినేత అద్దంకి ప్రభాకర్ బుధవారం పేర్కొన్నారు. కావలి పట్టణంలో స్థానిక రెండవ వార్డులో టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కావ్య క్రిష్ణారెడ్డికి మద్దతుగా తెలుగుదేశం బిసి నేత అద్దంకి ప్రభాకర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కావ్య క్రిష్ణారెడ్డి మంచితనానికి మారుపేరు, ప్రజల కష్టాలు ఉంటే ముందుంటారని తెలిపారు. 2వ వార్డులో కరపత్రాలు ఇంటింటికి పంచారు.

అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



కోవూరు నియోజకవర్గంలోని 84 పంచాయతీల్లో అభివృద్ధే తమ లక్ష్యమని కోవూరు నియోజకవర్గ ఉమ్మడి టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఇందుకూరుపేట మండలంలోని కొమరిక గ్రామంలో ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గం అవినీతి, వివాదరహిత నియోజకవర్గంగా కోవూరును మార్చడమే తమ లక్ష్యమన్నారు. దశాబ్ధకాలంగా పెండింగ్‌లో ఉన్న ముదివర్తిపాలెం – కొమరిక లింక్ రోడ్డు, వారణాసి కండ్రిగ – మైపాడు లింక్ రోడ్డును అధికారంలోకి రాగానే అభివృద్ధి చేస్తామని తెలిపారు. టిడిపి ప్రభుత్వం రాగానే కొమరికలో హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. తనకు తెలిసిన రాజకీయం ప్రజలకు సేవ చేయడమేనని అన్నారు. అనంతరం పోలంరెడ్డి దినేష్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో కొమరిక గ్రామంలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రావిళ్ల వీరేందర్ నాయుడు, పార్లమెంటరీ కార్యనిర్వాహన కార్యదర్శి చెంచు కిషోర్‌యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మా నాన్న చేసిన అభివృద్ధి పనులే తిరిగి ఆయన్ను గెలిపిస్తాయని టిడిపి ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డి కుమార్తె కైవల్యారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మహిళా విభాగం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి విజయం కోసం ఆత్మకూరు పట్టణంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వారి కుమార్తె ఆనం కైవల్యమ్మ, రాష్ట్ర మహిళ కార్యదర్శి పులిమి శైలజ రెడ్డి తెలుగుదేశం మహిళా విభాగపు సభ్యులు పట్టణ మహిళలు ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని సత్రం సెంటర్ నుండి బయల్దేరి ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ కరపత్రాలు పంచారు. టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థిగా ఆనం రామ నారాయణరెడ్డిని, పార్లమెంటు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి చెరుకూరు పద్మావతమ్మ, వజ్రమ్మ, టిడిపి నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని లక్కరాజుపల్లె, బెడుసుపల్లె గ్రామాలలో బుధవారం వైసిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపికి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఆత్మకూరు నియోజకవర్గం ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి, నెల్లూరు వైసిపి పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, అనంతసాగరం మండల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ కేత రామకృష్ణారెడ్డి, అనంతసాగరం మండల వైసిపి యువత అధ్యక్షులు బట్రెడ్డి నాగేందర్ రెడ్డి, నాయకులు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థికి మద్దతు ఇవ్వడం లేదు..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు తాను మద్దతు ఇవ్వడం లేదని మాజీ శాసనసభ్యులు దివి శివరాం తెలిపారు. నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ కి సంబందించిన ఉలవపాడు కార్యాలయంలో శివరాం బుధవారం కొందరు వ్యక్తులతో కూర్చొని మాట్లాడుతూ పై విషయం చెప్పారు. రాజేష్ తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తానంటూ ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో శివరాం రాజేష్ కార్యాలయంలో కూర్చొని మాట్లాడడం ప్రాధాన్యత సంతరించుకుంది.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని జాలరామయ్య రైస్ మిల్ ప్రాంతాల్లో శంఖారావం కార్యక్రమం నిర్వహించిన కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వర్రావు సతీమణి ఇంటూరి సౌజన్య ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరు అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావుకి మద్దతు ఇవ్వాలని, అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, వార్డు మహిళల,టిడిపి నాయకుడు పిడికిటి రఘునాథరావు తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడులో బుర్రా ప్రచారం

ప్రజాశక్తి ఉలవపాడు

మండల కేంద్రమైన ఉలవపాడులో బుధవారం నాడు కనిగిరి శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ ప్రచారంలో భాగంగా ఉలవపాడు విచ్చేశారు .శనివారం నాడు జరిగే కార్యక్రమాలను కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం ఆత్మకూరు గ్రామంలో నాయకులను కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో చేజర్ల వెంకట్రామిరెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా , వైఎస్‌ఆర్సిపి మండల అధ్యక్షులు పోతురాజు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి కృషి



ప్రజాశక్తి-కావలి : సమాజానికి సేవ చేయాలనే కోరికతో తాను రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో జై భీమ్ రావ్ భారత్ పార్టీ కావలి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని డాక్టర్ " రెవ. మైనంపాటి ఏసురత్నం తెలిపారు. బుధవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తాను తన ట్రస్ట్ ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టామని, తన సేవలను గుర్తించి ప్రముఖ మాజీ హై కోర్టు న్యాయమూర్తి, జై భీమ్‌రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు జడ శ్రావణ్ కుమార్ తనను కావలి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేయాలని ఆహ్వానించారని తెలిపారు. తనను గెలిపిస్తే కావలిలో తిష్ట వేసి ఉన్న ప్రధాన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఓట్లకోసం డబ్బు, మద్యం, ఇతర ఈజీ మనీకి చెందిన బహుమతులకు అమూల్యమైన ఓట్లు అమ్ముకోవద్దని ఆయన హితవు పలికారు.

రంజాన్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అనంతసాగరం

ఈదుల్ ఫితర్ ఆస్తాన ఎ మష్ కూరియా అనంతసాగరం దర్గా పీఠాధిపతులు గురువర్యులు శ్రీ హజరత్ సయ్యద్ షా సాని సాహెబ్ ఖిబ్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే యావత్ మానవాళి అంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లా సుబాహనక కృప అందరిపై ఉండాలని, రంజాన్ మాసం విశిష్టత గురించి వివరించారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలో బుధవారం తహశీల్దార్ నరసింహారావు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నరసింహారావు మాట్లాడుతూ ఎండల తీవ్రత దృష్ట్యా మండలంలోని ప్రజలు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ గిరీష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమేష్, కంప్యూటర్ ఆపరేటర్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

దృశ్యం



రంజాన్ శుభాకాంక్షలు

దుమ్ముమయంగా ఇస్కపాలెం..!

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అవస్థల్లో గ్రామస్తులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కాంట్రాక్టర్ ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా ఓ గ్రామం దుమ్ము దూళి తో నిండిపోతోంది. ఫలితంగా ఆ గ్రా మ ప్రజలు కాలుష్యం కోరల్లో విలవి లలాడుతున్నారు. వివరాల్లోకి వెళి తే... మండలంలోని ఇస్కపాలెం గ్రామం ద్వారా వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుకు ఇటీవల సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది. సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్త యి నెల రోజులు కావస్తోంది.కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం అనంతరం క్యూరింగ్ కోసం రోడ్డుపై సిమెంట్, ఇసుక కలిపి ఏర్పాటు చేసిన కట్టలను తొలగించకుండా అలానే వదిలేసి వెళ్లిపోయాడు. దాంతో ప్రజలు దుమ్ము కొట్టుకొని పోతున్నారు. అసలే భగభగ మండుతున్న ఎండలు, ఆపై రోడ్డుపై ఎగసి పడుతున్న దుమ్ము దూళి గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. అంతేకాకుండా ఈ గ్రా మం మండల కేంద్రం కావడంతో వివి ధ పనుల కోసం ప్రజలు నిత్యం రా వాల్సిన పరిస్థితి. మండల కేంద్రానికి వివిధ గ్రామాల ప్రజలు పనుల నిమి త్తం వస్తే దుమ్ము దుమ్ము కొట్టుకోవాల్సిందే. విపరీతమైన దుమ్ము వల్ల వి ద్యార్థులు ప్రజలు మహిళలు మొహా నికి బట్ట అడ్డు పెట్టుకోవాల్సిందే. ఈ మండలంలో 22 గ్రామ పంచాయితీ లు 60కిపైగా మజారా గ్రామాలు వు న్నాయి. మండల కేంద్రంలో అన్ని ప్ర భుత్వ కార్యాలయాలతో పాటు, ప్ర భుత్వ జూనియర్ కళాశాల, బిసి, ఎస్సి వసతి గహాలున్నాయి. నిత్యం వివిధ గ్రామాల నుండి విద్యా ర్థులు అధిక సంఖ్యలో విద్యను అ భ్యసించడానికి మండల కేంద్రానికి వస్తూ ఉన్నారు. ప్రధాన రహదారి కావడంతో ఈ రోడ్డుపై నిత్యం వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. రోడ్డు మీద ఏ చిన్న వాహనం వెళ్లినా రోడ్డుపై వున్న దుమ్ము దూళి విపరీ తంగా పైకి లేస్తుంటుంది. సంబంధిత అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తూ ఉండటం వల్ల అధికారుల పట్ల మండల ప్రజలు అస హనం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో ఎలాంటి సమయ పాలన లేకుండా వెళ్తుండ డంతో రహదారి వద్ద ట్రాఫిక్ జాం అవడమే కాక వ్యాపార దుకాణాల్లో దుమ్ము, ద్విచక్ర వాహన దారులకు కంటి సమస్యలు ఎదురవుతున్నాయి. భారీ వాహనాల నుంచి అతి భారీ వాహనాలు తిరగతుండటంతో రోడ్డుపై వున్న దుమ్ము, ధూళి రోడ్డు పక్కన ఉన్న ఇండ్లలో నిండిపోతోం ది. రాత్రనక, పగలనక లారీలు ని త్యం తిరుగుతూ కాలుష్య వాతావర ణాన్ని కల్పించడంతో గ్రామస్తులు తీ వ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా దగ్గు ఆయాసంతో బాధ పడుతున్న వారు ఈ దుమ్ము దూళి తో ఊపిరి పీల్చడానికి కూడా తంటా లు పడుతున్నారు. రేగుతున్న దు మ్ము కారణంగా ఎక్కడ శ్వాసకోశ వ్యాధులకు గురి కావాల్సి వస్తుందో నని గ్రామస్తులు ఆందోళన చెందుతు న్నారు. పరిస్థితి అత్యంత దారుణం గా తయారైనప్పటికి ఇంత ఆర్అం డ్బి అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం పట్ల ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖల ఉన్న తాధికారులు జోక్యం చేసుకొని దు మ్ము, దూళి కాలుష్యం కోరల నుంచి కాపాడాలని ఇస్కపాలెం ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



బస్సు రాకతో దుమ్మురేగిన దృశ్యం

పొదలకూరు రోడ్డును సుందరంగా తీర్చిదిద్దుతా

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ

మా కుటుంబ సభ్యులు ఇంటింటికి ప్రచారం నిర్వహించి.. సమస్యలు తెలుసుకున్నారు. 33 రోజులు కష్టపడి మాకోసం పనిచేయండి. ఐదేళ్లపాటు మీకోసం కష్టపడి పనిచేసే మీ కుటుంబంలో ఒక సభ్యుడిగా నిలిచిపోతారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 33వ డివిజన్, వెంగళరావు నగర్ లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 9 సార్లు కరెంటు ఛార్జీలు పెంచి, సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం వేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పెంచిన కరెంటు బిల్లులు తగ్గిస్తామన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనను ఓటు వేసి ఆశీర్వదించి, గెలిపించాలన్నారు.



ప్రచారంలో పాల్గొన్న ఎంఎల్ఎ కోటంరెడ్డి

నేడు కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలో నేడు గురువారం సాయంత్రం 4-00గంటలకు మండలకేంద్రం నకు నెల్లూరు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి, కందుకూరు అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి మధుసూదన్ యాదవ్‌లు రానున్నట్లు మండల వైసిపి అధ్యక్షులు పరిటాల విరా స్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు మండలకేంద్రం లోని గాంధీ నగర్ నుంచి అగ్రహారం రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమాన్ని విజవంతం చేయాలని కోరారు.

కంటేపల్లిలో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం

రాబోయే 30 రోజుల్లో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వమే రాబోతుందని సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జోస్యం చెప్పారు. మండలంలోని కంటేపల్లి గ్రామంలో బుధవారం కూటమి తరపున సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నా తన తండ్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో సర్వేపల్లి లో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారం రాగానే ప్రతి ఇంటికి తమ పథకాలను చేరుతాయన్నారు.జులై నుంచి రూ4వేలు పెంచి పింఛన్ దారులకు పింఛన్ అందిస్తామన్నారు. తమ ప్రభుత్వం రాగానే పేదలకు మంచి ఇల్లు కట్టించి ఇస్తామని, పేదలను మోసం చేసిన వారి దగ్గర నుండి రూ ప్రతి రూపాయి రికవరీ చేసి తిరిగి ప్రజలకు ఖర్చు పెడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాజ యాదవ్, ధనుంజయ నాయుడు, మునుస్వామి, ప్రసాద్ యాదవ్ గోపాలయ్య మల్లికార్జున్, నాగరాజు, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.



రాజగోపాల్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు వైసీపీ కార్యాలయంలో బుధవారం వైసిపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో ఉలవపాడు మండలం రిజర్వ్ ఫారెస్ట్ కాలనీ నుంచి పలువురు యువకులు తెలుగుదేశం పార్టీ వీడి వైఎస్ఆర్ సీపీలో చేరారు.ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ జగనన్న అన్ని రంగాల ప్రజలను ప్రోత్సహిస్తూ ఎస్సి, ఎస్టీ, బీసీ వర్గాలను రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పనిచేస్తున్నారు జగనన్నకు మద్దతుగా రాజకీయాల్లోకి ప్రవేశించడానికి అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు దామతోటి రాజ్ కుమార్, ముద్దసాని నవీన్, కష్ణా నేతత్వంలో పలువురు యువకులు పార్టీలో చేరారు. వీరిలో ముఖ్యులు షేక్ అల్తాఫ్, దామతోటి ఈశ్వర్, కంచర్ల తేజ, షేక్ గౌస్ బాషా, దావతోటి గోపి, బి భాను వంశీ, కే గోవింద్, డి రవితేజ తదితరులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు.



టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

గుడ్లూరు, బద్ధిపూడి, ఓగూరుల నుంచి సుమారు 500 కుటుంబాలకు పైగా టిడిపిలో చేరాయి. కందుకూ రులో అంచ నాల కు మించి అనూహ్య స్పందన కనిపిస్తోంది. ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావు గెలుపును ఎవరూ ఆపలేరు... అంటూ తెలుగుదేశం, జనసేన బిజెపి కూటమి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కందుకూరు మండలం, ఓగూరు గ్రామానికి వచ్చిన ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావులకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. తప్పెట్లు, మంగళ వాయిద్యాలతో ఓగూరు దద్దరిల్లింది. గ్రామానికి చెందిన ఒంగోలు డెయిరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు గ్రామ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ముందుగా గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం నాగేశ్వరరావును గుర్రంపై ఊరేగిస్తూ వేదిక వద్దకు తీసుకెళ్లారు. అక్కడ జరిగిన కార్యక్రమంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకులు కార్యకర్తలు అంతులేని ఉత్సాహం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ఇదే ఉత్సాహంతో మరో నెల రోజులు కష్టపడి ఎమ్మెల్యేగా నాగేశ్వరరావును, ఎంపిగా తనను గెలిపించాలని కోరారు. ఒంగోలు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఓగూరు గ్రామం మొదటి నుంచి తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిం దన్నారు.కొత్తగా టిడిపిలోకి వస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీలో చేరుతున్న వారందరికీ తగిన ప్రాధాన్యత ఉంటుందని, అందరూ కలిసిమెలిసి పార్టీ విజయాన్ని కషి చేయాలని సూచించారు.



గర్భిణులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లూరు

గుడ్లూరు ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో 25 మంది గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు డాక్టర్ సబిహాసుల్తానా బుధవారం నిర్వహించారు. రక్తహీనత ఉన్న గర్భిణులకు ప్రత్యేక ఇంజక్షన్లు చేశారు. గర్భిణులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని నిరంతరం పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.

వైభవంగా మహాలక్ష్మిఉత్సవాలు

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని ఈదగాలి పంచాయతీ పాతూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం 58వ ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి.ఉత్సవాల్లో భాగంగా మూడు రోజులుగా పూలు, విద్యుత్, దీపాలంకరణలతో,దేవస్థానాన్ని శోభయా మనంగా అలంకరించారు. అమ్మవారిని ప్రత్యేక పూజలతో అత్యంత రమణీయంగా అలంకరించి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఊరేగింపు ముందు కీలు గుర్రాలు,మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ భారీగా బాణా సంచ పేల్చారు. ఉత్సవానికి ఉభయకర్తలుగా టంగుటూరు శైలజా రెడ్డి, చల్లా యామినిరెడ్డి, చల్ల నాగార్జున రెడ్డి, అల్లూరు కమలాకర్ రెడ్డి, బొజ్జ అశోక్ రెడ్డి, వడ్డెర,గౌడ, పల్లెకాపుల సంఘాలు వ్యవహరించాయి. కనువిందుగా నిర్వహించిన గ్రామోత్సవాన్ని తలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలు ప్రజలు,భక్తులు పోటీపడ్డారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సోమిరెడ్డి

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-వెంకటాచలం

నెల్లూరులోని వేదయపాలెంలోని సోమిరెడ్డి కార్యాలయంలో వెంకటాచలం పంచాయతీ వడ్డీపాలెం గ్రామానికి చెందిన యనమల రాజేంద్ర ఆధ్వర్యంలో వైసీపీ 9వ వార్డు మెంబర్ ఉప్పు రాఘవేంద్ర, వెంకటేశ్వర్లు, సహా 24 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరాయి.వీరికి సోమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి టిడిపి లోకి సాధరంగా ఆహ్వానిం చారు.కార్యక్రమంలో మునిరత్నం బాబురావు చిరంజీవి అశోక్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.